నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
గురువారం | మార్చి 21, 2024 | www.navatelangana.com

22న మీనా మహిళా కళాశాలలో జాబ్ మేళా

నవతెలంగాణ-మిర్యాలగూడ

స్థానిక మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాల నందు ఈనెల 22న హైదరాబాదుకు చెందిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ హైకీల ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించనున్నట్టు కళాశాల చైర్మెన్ ఎండి.మహమ్మద్ అలీ, డైరెక్టర్ షహలా బూతుల్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ ప్లేస్మెంట్స్ నియామకాలకు బీటెక్, ఏదైనా డిగ్రీ అర్హత సాధించిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి సంవత్సరం ఆదాయం దాదాపు 5 లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంత విద్యావేత్తలు ఉపయోగించుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్, ఇతర వివరాల కోసం 8520959390 ఫోన్ ద్వారా సంప్రదించాలని పేర్కొన్నారు.

దేవరకొండలో ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ -దేవరకొండ

రాబోయే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బుధవారం పట్టణకేంద్రంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎలాంటి వాంఛనీయ సంఘటన జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా, దేవరకొండ డివిజన్ పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ కవాతును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ గిరిబాబు ,సీఐ నరసింహులు, రూరల్ సీఐ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పట్టణ అధ్యక్షునిగా సత్యం గౌడ్

నవతెలంగాణ - చండూరు

బీజేపీ పట్టణ అధ్యక్షునిగా పట్టణ కేంద్రానికి చెందిన పందుల సత్యం గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి బుధవారం ఆయనకు నియామక పత్రం, అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



రబీలో తక్షణమే వరి పంటను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పటికే బోర్ల కింద సాగుచేసిన వరి ధాన్యం కటింగ్ చేస్తున్నారని పేర్కొన్నారు. వర్షాభావంతో ఇప్పటికే సగం వరిచేలు ఎండిపోయాయన్నారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో చేతికందిన కొద్దిపంటను రైతులు మధ్య దళారీలకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. ధాన్యాన్ని నిలువ చేయడానికి రైతుల వద్ద గోదాములు లేవన్నారు. ప్రభుత్వం తక్షణమే అన్ని గ్రామాల్లో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరల బ్యానర్లను పెట్టాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ కూడా ఈ రబీలోనే ఇవ్వాలన్నారు. మద్దతులకు కొనుగోలు ధరలకు చేయని వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లాస్థాయిలో రాజకీయ పార్టీలతో, రైతు సంఘాలతో, మిల్లర్లతో జాయింట్ సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు.


పెయిడ్ న్యూస్ పరిశీలనకు మానిటరింగ్ కమిటీ

● ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి : డీఆర్ఓ రాజ్యలక్ష్మి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ప్రచురితమయ్యే రాజకీయ ప్రకటనల పరిశీలన,పెయిడ్ న్యూస్ పరిశీలన కోసం మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్టు జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, మీడియా సెంటర్‌ను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీడియా ఛానళ్లలో ప్రసారమయ్యే రాజకీయ ప్రకటనలకు తప్పనిసరిగా ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి సమాచారాన్ని మీడియా సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు మీడియా ప్రతినిధులకు తెలియజేస్తామన్నారు.ఈ సమావేశంలో ఎంసీఎంసీ మెంబర్ సెక్రెటరీ, డీపీఆర్ఓ యు. వెంకటేశ్వర్లు, మీడియా రిలేషన్స్ నోడల్ అధికారి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, ఎంసీఎంసీ సభ్యులు, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి రావు, సీనియర్ జర్నలిస్టు, ఎంసీఎంసీ సభ్యులు సేశాచార్యులు, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజకుమార్, ఎంసీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల కాకపోవడం, చెరువులు కుంటల్లో నీళ్లు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు బావులు ఎండిపోయాయి. దీంతో చేతికి వచ్చిన వరి పంట మధ్యలోనే ఎండిపోయింది. వేలాది రూపాయలు పెట్టి పంట పండించిన రైతులు ఎండిపోయిన పంటను చూసి గుండెలవిసేలా విలపిస్తున్నారు. అష్ట కష్టాలు పడి పంటను పండించుకోగా వచ్చిన సగం దిగ్గుబడిని అమ్ముకునేందుకు రైతుల అష్ట కష్టాలు పడుతున్నారు. రైతుల అవసరాన్ని ఆసరా చేసుకున్న మిల్లర్లు సిండికేట్‌గా మారి ధాన్యం ధరను పూర్తిగా తగ్గించి రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారు. నాణ్యత గల ధాన్యానికి మంచి ధరకే కొనుగోలు చేయాలని, ధర తగ్గిస్తే చర్యలు తీసుకుంటామని ప్రజా ప్రతినిధులు, అధికారులు హెచ్చరిస్తున్నా మిల్లర్ల తీరు మాత్రం మారడం లేదు.

మారని మిల్లర్ల తీరు..!

● ధాన్యం కొనుగోలులో అలసత్వం ● ధర తగ్గించి కొంటున్న మిల్లర్లు
● ఆందోళన బాటలో అన్నదాతలు ● హెచ్చరించినా ఫలితం శూన్యం



నవతెలంగాణ- మిర్యాలగూడ

మిల్లుల వద్దకు వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మిల్లర్లు ఏదో ఒక సాకు చూపి కొర్రీలు పెడుతున్నారు. ఆయకట్టులో సన్న రకం ధాన్యమైన మహేంద్ర చింట్లు, కావేరి చింట్లు, హెచ్ ఎమ్‌టీ, పూజ వంటి సన్న రకం పంటలు సాగు చేశారు. కొన్నేండ్లుగా సన్నరకం ధాన్యానికి ఎక్కువగా డిమాండ్ ఉండడం వల్ల రైతుల ఎక్కువ మొత్తంలో ఈ పంటను సాగు చేస్తున్నారు. పంట కోసిన వెంటనే మిల్లుకు తీసుకొస్తే తేమతో సంబంధం లేకుండా ధాన్యాన్ని అధిక ధర నిర్ణయించి మిల్లర్లు కొనుగోలు చేసేవారు. 20 రోజుల క్రితం కోతలు ప్రారంభంలో మిల్లర్లు క్వింటాల్‌కు ఈ రకం ధాన్యానికి రూ.2700 చొప్పున ధర నిర్ణయించి కొనుగోలు చేశారు. వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేవారు రోజులు గడిచిన కొద్ది ధాన్యం రాక పెరగడంతో రోజురోజుకు ధర తగ్గిస్తూ వస్తున్నారు. ధాన్యంలో తాలు, తేమ శాతం ఎక్కువగా ఉందని, పచ్చి గింజ ఉందని సాగులు చెప్పి ధర తగ్గిస్తున్నారు. మిల్లు వద్ద రోజుల తరబడి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు పడిగాపులు కాసి చివరికి మిల్లర్లు నిర్ణయించిన ధరకే అమ్ముకునే పరిస్థితి నెలకొంది. ఇప్పుడు ఆ రకం ధాన్యానికి 400 నుంచి 600 వరకు ధర తగ్గించి 2,100 నుంచి 2300 వరకు ధర వేస్తున్నారు.

అంధ్రా టు మిర్యాలగుడాకు ధాన్యం దిగుమతి

ఆసియా ఖండంలోనే అత్యధిక రైస్ మిల్లు కలిగిన మిర్యాలగూడలో ,పరిసర ప్రాంతాలతో పాటు ఇతర జిల్లాలు ఇతర రాష్ట్రాలను ధాన్యం దిగుమతి పెద్ద ఎత్తున జరుగుతుంది. తొలత మిల్లర్లు స్థానిక ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆ తర్వాత ఇతర జిల్లాలు ఇతర రాష్ట్రాల నుండి తక్కువ ధరకు ధాన్యాన్ని దిగుమతి చేసుకుంటున్నారు. స్థానికంగా పండిన వరి పంటను పూర్తిగా కొనుగోలు చేయకుండానే తక్కువ ధరకు ఇతర రాష్ట్రాలను ధాన్యాన్ని కొనుగోలు చేసి లారీల ద్వారా మిల్లులకు తరలించుకొని కోట్ల రూపాయల వ్యాపారం సాగిస్తున్నారు. 15రోజుల నుండి మిల్లర్లు ఆంధ్ర రాష్ట్రం నుండి సన్న రకం ధాన్యాన్ని అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి మిల్లులలో దిగుమతి చేసుకుంటున్నారు. ఆంధ్ర ప్రాంతంలోని ఆయా జిల్లా గ్రామాలలో ప్రత్యేకంగా కమిషన్ ఏజెంట్లను నియమించి వారి ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేయించి లారీల్లో దిగుమతి చేసుకుంటున్నారు . అక్కడ తక్కువ ధరకే ధాన్యం దొరకడం వల్ల ఆ ధాన్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇక్కడ ధాన్యం ధర ఎక్కువగా పెట్టేందుకు ఇష్టపడకపోవడంతోపాటు కొనుగోలు చేయడమే నిలిపివేశారు. స్థానిక ధాన్యం వస్తే తాము కొనుగోలు చేయడం లేదని నిక్కచ్చిగా చెప్పి అక్కడి నుంచి పంపించేస్తున్నారు. రాత్రి పగలను తేడా లేకుండా లారీల్లో మాత్రం పదుల సంఖ్యలో ప్రతిరోజు ధాన్యం దిగుమతి చేసుకుంటున్నారు.

పాలకులు... అధికారుల హెచ్చరికలు బేఖాతరు..?

ధాన్యం కొనుగోలు.... ధర విషయంలో పాలకులు అధికారులు ఎన్నిసార్లు ఆదేశాలు హెచ్చరికలు జారీ చేసినా మిల్లర్లు మాత్రం వాటిని బేఖాతరు చేస్తున్నారు. ఇప్పటికే రెండుసార్లు జిల్లా స్థాయి ఉన్నతాధికారి, సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులు మిల్లర్లతో సమావేశాలు జరిపి మిల్లుకు వచ్చిన వెంటనే ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, నాణ్యతను బట్టి మంచి ధర ఇవ్వాలని పలుమార్లు ఆదేశించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రతి మిల్లుకు తిరిగి ధాన్యం కొనుగోలు చేసే విషయంలో రైతులను ఇబ్బందులు పెట్టొద్దని, వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మంచి ధర ఇవ్వాలని ఆదేశించినా అది అమలు కావడం లేదు. ఈ సోమవారం అధికారులు సమావేశం జరిపి స్పష్టంగా క్వింటాల్‌కు రూ.2450 చొప్పున ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ధర తగ్గిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అయినా మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ఆసక్తి చూపడం లేదు. రోజంతా పడిగాపులు కాయించి చివరికి క్వింటాల్‌కు రూ. 2300కు మించి ధర ఇవ్వడం లేదు. ఎన్నిసార్లు హెచ్చరికలు జారీ చేసిన మిల్లర్ల తీరు మాత్రం మారడం లేదు దాని ఫలితంగా రైతులు ప్రతి సీజన్లోనూ తీవ్రంగా నష్టపోవాల్సి వస్తున్నది.

మహర్షి మిల్లు సీజ్ చేయాలని మంత్రి ఆదేశం



మిర్యాలగూడలో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు వచ్చిన ఆర్అండ్‌బి సినిమా టో గ్రాఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దారిలో వేములపల్లి మండలం శెట్టి పాలెం గ్రామ శివారులో మహర్షి రైస్ మిల్లు వద్ద రైతుల ఆందోళన చూసి ఆగారు. ఆందోళన ఎందుకు చేస్తున్నారో రైతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు చేయడం లేదని, రోజంతా మిల్లుల వద్ద పడి గాపులు కాయిస్తున్నారని, చివరికి ధన్యంకొని ధర తక్కువగా ఇస్తున్నారని రైతులు మంత్రికి వివరించారు. స్పందించిన మంత్రి జిల్లా జాయింట్ కలెక్టర్‌కు ఫోన్ చేసి ధాన్యం కొనుగోలులో మిల్లర్ల అలసత్వాన్ని నిరసిస్తూ మహర్షి రైస్ మిల్లు వెంటనే సీజ్ చేయాలని ఆదేశించారు. గతంలో తాను ధాన్యాన్ని 2500 నుంచి 3,000 కు కొనుగోలు చేయాలని ఆదేశించానని కానీ మిల్లర్లు ఆ ఆదేశాలను పాటించడం లేదని ధాన్యం తక్కువ కొనుగోలు చేసిన మిల్లులను వెంటనే సీజ్ చేయాలని ఆదేశించారు. మిల్లర్లు దారికి ఎలా రారో చూసుకుంటానని, ఈ విషయంపై ముఖ్యమంత్రికి వివరించి మిల్లర్లపై చర్యలు తీసుకునేలా చూస్తానన్నారు. దీంతో జిల్లా సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులు మిల్లులోనే కూర్చుని అక్కడికి వచ్చిన ధాన్యాన్ని అంతా దిగుమతి చేయించి ఆ తర్వాత మిల్లును సీజ్ చేశారు. దీంతో మిల్లర్లు మంత్రి తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

● సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చినపాక లక్ష్మీనారాయణ, తుమ్మల వీరారెడ్డి



నల్లగొండటౌన్

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్మికోద్యమ నాయకులు కామ్రేడ్ తిరందాసు గోపి స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులపై చేస్తున్న దాడికి వ్యతిరేకంగా సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలనిసీఐటీయూ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు చినపాక లక్ష్మీనారాయణ, తుమ్మల వీరారెడ్డిలు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక దొడ్డి కొమురయ్య భవన్ లో సీఐటీయూ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు తిరందాసు గోపి7వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో జరిగిన అనేక కార్మిక సమ్మె పోరాటాలలో ముఖ్యమైన పాత్ర నిర్వహించిన గొప్ప కార్మిక నాయకుడు తిరందాసు గోపి అని కొనియాడారు. కార్మిక చట్టాలను సాధారణ కార్మికులకు వివరించి కార్మిక వర్గాన్ని చైతన్యం చేయడంలో చురుకుగా వ్యవహరించారన్నారు. ఆయన లేని లోటు ఉమ్మడి నల్గొండ జిల్లా కార్మికోద్యమానికి తీరనిలోటని అన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నాయకత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని 73 షెడ్యూల్ పరిశ్రమల్లో విడుదల చేసిన కనీస వేతనాలు జీవోలను సవరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణ చారి, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, నవతెలంగాణ జిల్లా ఇన్‌చార్జ్ పుప్పాల మట్టయ్య, జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, అద్దంకి నరసింహ, సలివొజు సైదాచారి, అవురేషు మారయ్య, పల్లె నగేష్, దాసోజు ప్రభుచారి తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లి

నాంపల్లి: ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్మికోద్యమ నాయకులు తిరందాసు గోపి స్ఫూర్తితో సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో తిరందాసు గోపి7వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల నాయకులు గాదేపాక మరియమ్మ, గాదేపాక వైష్ణవి, ఏదుళ్ళ రాములమ్మ, పార్వతమ్మ, ఈరమ్మ ఎదుళ్ళ వెంకటేష్, రవితేజ, జలంధర్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


మునుగోడు

మునుగోడు: ఉమ్మడి నల్గొండ జిల్లాలో జరిగిన అనేక కార్మిక సమ్మె పోరాటాలలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తిరందాస్ గోపి ముఖ్యమైన పాత్ర నిర్వహించారని సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు కొనియాడారు. బుధవారం మండల కేంద్రంలోని కార్మిక భవనంలో గోపి 7 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో సీఐటీయూ మాజీ మండల కార్యదర్శి యాస రాణి శ్రీను , సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు వేముల లింగస్వామి , ఎర్ర అరుణ , నీల అండాలు, నూకల పెద్దమ్మ , వేముల విజయ్ ,వంపు యాదయ్య, నీరుడు రాజ్యలక్ష్మి , కొక కమలమ్మ , చెడుబుద్ధి యాదమ్మ , పందుల పావని , పద్మ, బొజ్జ సుజాత, పోలే అండాలు , ఆకారం లలిత , పందుల సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు .

మర్రిగూడ : కామ్రేడ్ తిరందాసు గోపి స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలో గోపి ఏడవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన నరసింహ, ఆ సంఘం మండల నాయకులు ఏరుకొండ లచ్చయ్య, ఒంపు ముత్తమ్మ, గ్యార యాదగిరి,నరసమ్మ,లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.


మర్రిగూడ

డీఆర్‌సీ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-దేవరకొండ


దేవరకొండ

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా దేవరకొండలో ఏర్పాటు చేయనున్న ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను బుధవారం జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన పరిశీలించారు. ఎన్నికల డిస్ట్రిబ్యూటర్స్ సెంటర్ ఏర్పాటుకు పలు ప్రదేశాలను పరిశీలించారు. ముందుగా పట్టణంలో గతంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌గా ఏర్పాటు చేసిన ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను పరిశీలించారు. అనంతరం తాటి కోల్ రోడ్డు లోని పెంచికల్ పహాడ్ లోని అవుట్ డోర్ స్టేడియం, మండలంలోని మైనంపల్లి పరిధిలోని తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ను పరిశీలించారు. డిగ్రీ కళాశాలలో లైబ్రరీ, తరగతి గదులు, విద్యార్థినుల కోసం తయారుచేసిన భోజనం కలెక్టర్ తిని పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఛాంబర్ లో విజిటింగ్ రిజిస్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం, వంటగది, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, వంటలు చేసే సమయంలో గ్లౌజును ఉపయోగించాలని వంట మనుషులకు సూచించారు .కళాశాల ప్రిన్సిపాల్ శ్యామల నీటి కొరత ఉన్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల డిస్ట్రిబ్యూటర్స్ సెంటర్ ను ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలోనే ఏర్పాటు చేయాలని సూచించారు .ఆమె వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ,ఆర్డీఓ శ్రీరాములు, డీఎస్పీ గిరిబాబు ,తహసీల్దార్ సంతోష్ కిరణ్ ,ఎంపీడీవో సుదర్శన్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి ఉన్నారు.

హాలియా : నల్గొండ నాగార్జునసాగర్ హైవేపై పులిమామిడి స్టేజి వద్ద ఎస్ఎస్‌టి, పోలీస్ చెక్ పోస్ట్ కలెక్టర్ దాసరి హరిచందన పరిశీలించారు. అనంతరం పట్టణకేంద్రంలోని ఐటిఐ కళాశాలలో డీఆర్సీ డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్‌ను సందర్శించారు. డీఆర్సీ సెంటర్లో మౌలిక సదుపాయాలు, సీసీ కెమెరాలు పనితీరు, ఎలక్ట్రిసిటీ, స్ట్రాంగ్ రూముల భద్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటర్ లిస్టులో పేరు ఎక్కడుందో పోలింగ్ కేంద్రం ఎక్కడ ఉందో ముందే చూసుకోవాలన్నారు.18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు కోసం ఎన్‌రోల్ చేసుకోవాలన్నారు. ఆమె వెంట రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ ఉన్నారు.

భారీగా పట్టుబడ్డ పేలుడు పదార్థాలు

● వివరాలు వెల్లడించిన ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ- నల్గొండ టౌన్



అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వాహన తనిఖీల్లో భారీగా పేలుడు పదార్థాలు పట్టుకున్నట్టు ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. బుధవారం స్థానిక జిల్లాపోలీస్ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో భాగంగా నాగార్జున సాగర్ అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద నాగార్జున సాగర్ సీఐ బీసన్న, ఎస్ఐ సంపత్, హెచ్‌సీ వెంకటేశ్వర్లు, హెచ్.జి దౌలా వాహన తనిఖీ నిర్వహిస్తున్నారు. ఒంగోలు మార్కాపూర్ నుంచి హైదరాబాద్ నార్సింగ్ వైపు వెళ్ళే AP 02 X 8272 నంబర్ గల వ్యాన్‌ను తనిఖీ చేయగా అందులో ఎటువంటి ఆధారాలు లేని 1450 కిలోల జిలెటిన్ స్టిక్స్, 3000 మీటర్ల పొడవు గల సేఫ్టీ ఫీజ్ వాహనానికి లైసెన్స్ లేకుండా తరలిస్తున్నట్లు గమనించి వ్యాన్‌తోపాటు డ్రైవర్ నాగేంద్రబాబును అదుపులోకి తీసుకుని విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ లో పేలుడు పదార్థాల చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలి



నవతెలంగాణ-దామరచర్ల

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్‌పోస్ట్‌ల వద్ద తనిఖీలను క్షుణ్ణంగా చేపట్టాలని మిర్యాలగూడ ఆర్డీఓ జి శ్రీనివాస్ అన్నారు. దామరచర్ల మండలంలోని వాడపల్లి వద్ద గల సరిహద్దు చెక్‌పోస్ట్‌ను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులకు పలుసూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జవహర్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పి డీసీఎం బోల్తా

నవతెలంగాణ-నాగార్జునసాగర్

మిర్చి లోడ్‌తో వెళ్తున్న డీసీఎం వాహనం బోల్తాపడిన ఘటన నాగార్జునసాగర్ లో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ...హైదరాబాద్ వైపు నుంచి ఆంధ్ర రాష్ట్రం గుంటూరు జిల్లా నరసరావుపేట కు మిర్చి లోడ్ తో వెళ్తున్న డీసీఎం (ఏ.పి 39 యూ.బి 4799)హిల్ కాలనీ లోని బుద్ధవనం సమీపంలోని డౌన్ వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్లలోకి దూసుకెళ్లి బోల్తాపడింది.ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయలయ్యాయి.

నగదు, మద్యం పట్టివేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బుధవారంమండలకేంద్రంలో ఎస్సై నర్ర అంతి రెడ్డి ,సిబ్బంది వాహనాలు తనిఖీ చేశారు. వివిధ వ్యక్తుల వద్ద సరైన ఆధారాలు లేనందున వారి నుండి రూ.5,12,000 సీజ్ చేశారు. అదేవిధంగా మండలంలో అక్రమంగా నడుపుతున్న బెల్ట్‌షాపులపై రైడ్ చేసి11. 700 మిల్లీ లీటర్ల మద్యాన్ని పట్టుకున్నామని దాని విలువ రూ.2925 ఉంటుందని ఎస్సై తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
గురువారం | మార్చి 21, 2024 | www.navatelangana.com

నాలుగు ఇసుకట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ-కోదాడరూరల్

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు పట్టుకున్న సంఘటన మండల పరిధిలోని ద్వారకుంట గ్రామ శివారులో గ్రామ శివారులో బుధవారం చోటుచేసుకుంది.రూరల్ ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఇసుకను అనుమతిలేకుండా కోదాడ మండలం మంగలి తండా గ్రామా శివారులో పాలేరు వాగు నుండి కోదాడకు ఇసుకను తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లును దొరకుంట గ్రామ శివారులో పట్టుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్లు, ఓనర్లపై పోలీసులు కేసు నమోదు చేశారు.



18 మంది హిజ్రాల బైండోవర్

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 18న మండల కేంద్రంలో గ్రూపులుగా విడిపోయిన హిజ్రాలు డబ్బులు వసూలు చేసుకునే క్రమంలో గొడవపడి మెయిన్‌రోడ్డుపై ఒకరిపై మరొకరు దాడి చేసుకున్నారు.వారిపై ఎస్సై ఏడుకొండలు జనసంచార ప్రదేశంలో ప్రజలకు శాంతి విఘాతం కలిగించే విధంగా చేసినందుకు వారిపై కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ 18 మంది హిజ్రాలను తహసీల్దార్ ముందు బైండోవర్ చేశామన్నారు.జనసంచార ప్రదేశంలో ప్రజలు ఇబ్బందిపడే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.



ఎన్నికలు పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వహించాలి

- ఎన్నికలకు మీడియా సహకారం అందించాలి
- మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో కలెక్టరేట్‌లోని రూమ్ నెం.జి..4 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను బుధవారం ఆయన ఎస్పీ రాహుల్‌హెగ్డేతో కలిసి ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసీఎంసీ పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎన్నికలసంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేశామన్నారు.ఎంసీఎంసీ సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచారవ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్‌మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలు వంటి వాటిని సకాలంలో ఆమోదిస్తూ మంజూరు చేయాలని సూచించారు.శాటిలైట్ ఛానెల్స్‌లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలన్నారు.వార్తాపత్రికలు, ఈ-పేపర్‌లు, టెలివిజన్ ఛానెళ్లు, స్థానిక కేబుల్‌నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, మూవీహౌస్‌లు, సంక్షిప్తసందేశాలు, ఇతర ఆడియోవీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసీఎంసీ నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. జిల్లాలో ఎన్నికలు నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించేందుకు మీడియా సహకారం అవసరమన్నారు.ఎస్పీ మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్టం ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు, ప్రకటనలు ప్రసారం చేయొద్దన్నారు.వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్ బీఎస్.లత, అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, డీపీఆర్‌ఓ రమేశ్‌కుమార్, డీఈఈ మల్లేశం, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, మీడియామిత్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నూతనరోడ్లకు రూ.4.05 కోట్లు మంజూరు

నవతెలంగాణ-చిలుకూరు

మండలంలో నూతన రోడ్ల నిర్మాణానికి రూ.4.05 కోట్లు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని ఎస్టీ సెల్ జిల్లా నాయకులు అమృనాయక్ అన్నారు. కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డిని కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం చిలుకూరు నుండి జానకినగర్‌తండా వరకు పీడబ్ల్యూ రోడ్డు నిర్మాణానికి రూ.1.08 కోట్లు, చిన్నారిగూడెం గ్రామం నుండి ఎస్సెస్పీ కాల్వ కట్ట వరకు రూ.1.53 కోట్లు, నారాయణపురం నుండి తొగరాయ గ్రామానికి నూతన రోడ్డు నిర్మాణానికి రూ.1.44 కోట్లు మొత్తం కలిపి మండలానికి రూ.4.05 కోట్లు మంజూరు చేశారన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మండలం నుండి కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ అందిస్తామని దీమా వ్యక్తం చేశారు.



వీధికుక్కలస్వైరవిహారం

- 35 గొర్రెలు మృతి

నవతెలంగాణ-తిరుమలగిరి

వీధికుక్కలు స్వైరవిహారం చేయడంతో 35 గొర్రెలు మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి మండలంలోని వెలిశాల గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే..గ్రామానికి చెందిన ఎల్లాంల సమ్మయ్యకు చెందిన 35 గొర్రెలను వీధికుక్కలు వెంట పడి కొరికి చంపాయి..గొర్రెల విలువ రూ.3లక్షలు ఉంటుందని బాధితుడు వాపోయాడు. కాగా చనిపోయిన గొర్రెలను జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య పరిశీలించారు. సమ్మయ్యను పరామర్శించి ధైర్యం చెప్పారు.సమ్మయ్యను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వీధికుక్కలను నివారించాలని పలుమార్లు అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకుని వీధికుక్కలను నివారించాలని డిమాండ్ చేశారు.ఆయన వెంట జీఎంపీఎస్ మండల అధ్యక్షుడు కడారి లింగయ్య, కడారి కొమురయ్య, ఎల్లాంల అశోక్, ఎల్లాంల యాకయ్య ఉన్నారు.



యరగాని వెంకన్న మృతి చాలా బాధాకరం

- తెలంగాణ కల్లు గీతకార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

గీత కార్మికుడు యరగాని వెంకన్న మృతి చాలా బాధాకరమని తెలంగాణ కల్లు గీతకార్మిక సంఘం రాష్ట్రకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు.మండలంలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు యరగానివెంకన్న(45) శనివారం సాయంత్రం రోజువారీగా తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడి గాయాలవ్వడంతో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు.కల్లుగీత కార్మికసంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామానికి వెళ్లి మృతుని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిత్యం జీవనోపాయం గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తూ ఈ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు అబ్బగాని భిక్షం, జిల్లా కమిటీ సభ్యులు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ తండ రమేష్, మండల అధ్యక్షులు నోములవెంకన్న, సొసైటీ అధ్యక్షులు కాట్లవెంకన్న, మామిడిలింగయ్య, యరగాని నారాయణ, ఉయ్యాల మల్సూరు, యరగాని శ్రీను, పాండయ్య, యరగాని ఉపేందర్, లింగయ్య, సురభిసైదులు, ఎరుకల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.





జిల్లా అంతటా పటిష్ట నిఘా

- చెక్‌పోస్టుల్లో నిఘా పెంచాలి
- సీజర్ చేసిన ప్రతి దానికి రసీదు అందించాలి
- జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

లోకసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా అంతటా పటిష్ట నిఘా పెంచాలని జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశంలో ఎస్పీ రాహుల్ హెగ్డే ,జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్.లత, అదనపుఎస్పీ నాగేశ్వర్‌రావుతో కలిసి మాట్లాడారు.బ్యాంకర్లు డిజిటల్ లావాదేవీలపై అలాగే బ్యాంక్ లావాదేవీలు రూ.5 లక్షల నుండి 10 లక్షల వరకు జరిగే వాటిపై, పోస్టల్ శాఖ ద్వారా జరిగే లావాదేవీలపై గట్టి నిఘా ఉంచాలన్నారు.ప్రతిరోజు నివేదికను అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ టీములు నిరంతరం చేయాలన్నారు.చెక్ పోస్టుల వద్ద తనిఖీలు స్వాధీనం చేసుకున్న వాటికి తప్పకుండా రశీదు అందజేయాలని తెలిపారు. ఎక్సైజ్‌శాఖ టీమ్స్ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలన్నారు.లిక్కర్‌తో పాటు ఇతర మత్తుపదార్థాలను స్వాధీనం చేసుకోవాలన్నారు.జిల్లాలో నల్లబెల్లం,బెల్టుషాపుల నిర్వహణను కట్టడి చేయాలని సూచించారు.జిల్లాలో విధినిర్వహణలో ఉన్న టీములు, పోలీసు, ఎక్సైజ్, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.రెవెన్యూ పోలీస్ ఎక్సైజ్‌శాఖ వారు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ అప్పారావు, ఎక్సైజ్ పర్యవేక్షకులు లక్ష్మానాయక్,డీఎఫ్ఓ సతీష్‌కుమార్, ఇన్‌కంటాక్స్ అధికారి, డీసీఓ, లీడ్ బ్యాంకు మేనేజర్ బాపూజీ, పోస్టల్ సూపరింటెండెంట్,ఎలక్షన్ విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేటలో కార్డియాలజి సౌకర్యం కల్పించాలని వినతి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో కార్డియాలజీ వైద్యం ప్రధానమైనదని, ఈ వైద్యసౌకర్యం పేటలో కల్పించాలని కోరుతూ సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ లింగంపల్లిభద్రయ్య బుదవారం అదనపు కలెక్టర్ బీఎస్.లతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద,మధ్యతరగతి ప్రజల కుటుంబాలు ప్రయివేట్ వైద్యం బారిన పడి ఆర్థికంగా చిన్నాభిన్నం అవుతున్నాయన్నారు.ప్రజలు నష్టపోకుండా ఉండాలంటే రాష్ట్ర ప్రభుత్వం వైద్యంపై నమ్మకం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.సూర్యాపేట అధ్యయన వేదిక తరపున మూడు సమావేశాలను విస్తృతంగా నిర్వహించి,ప్రభుత్వం ఇంకా కల్పించాల్సిన వైద్య సదుపాయాల గురించి ముఖ్యమంత్రికి వినతిపత్రం ద్వారా తెలియ జేశామన్నారు.దీనిలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కార్డియాలజీ, న్యూరోసర్జన్, న్యూరో ఫిజీషియన్,డెంటల్ ఆపరేషన్, ఎన్ఆర్ఐ స్కాన్, ఈహెచ్ఎస్ సౌకర్యం కల్పించాలని, ఐసీయూ బెడ్స్ కెపాసిటీ పెంచాలన్నారు. తగినంత పారిశుధ్య సిబ్బందిని నియమించా లన్నారు.నిబంధనల మేరకు రోగులకు పౌష్టికాహారం అందించాలని కోరారు.గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ దవాఖానలలో సమయపాలన పాటించేలా పర్యవేక్షణ పెంచాలన్నారు. జిల్లాకేంద్రంలో ఆర్టీసీ హాస్పిటల్, ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలని కోరారు.నర్సింగ్ కాలేజీకి స్వంత భవనం విశాలమైన స్థలం కేటాయించి,కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కాకుండా రెగ్యులర్ సిబ్బందిని నియమించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో కో కన్వీనర్ రేపాక లింగయ్య ,సభ్యులు షేక్‌అబ్దుల్‌కరీం,చామకూరి నర్సయ్య, ఆవులనాగరాజు,నకిరేకంటి వెంకన్న, బయ్యదేవేందర్, పెరుమాళ్ల కోటయ్య, మెంతబోయిన సైదులు ఉన్నారు.



ఆధార్ అనుసంధానం చేపట్టండి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో మిగిలి ఉన్న ఉపాధి కూలీలా బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ అనుసంధానం సత్వరమే చేయాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ చాంబర్‌లో డీఆర్‌డీఏ సిబ్బంది పోస్టల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.ఉపాధి హామీ చట్టంలో జాబ్‌కార్డు ఉన్న వారికి వేసవిలో ఎక్కువ పనులు కల్పించాలని సూచించారు. జిల్లాలోని ఇంకా 8925 మంది ఉపాధిహామీచట్టం ద్వారా కూలీలకు ఆధార్‌కు బ్యాంకు అకౌంటు అనుసంధానం చేయాల్సి ఉందన్నారు.ఆ పనులను సత్వరమే పూర్తి చేసి కూలీలకు సకాలంలో వేతనాలందే విధంగా చూడాలని జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ జి.మధుసూదన రాజు,పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి రజినికి లేదు

నవతెలంగాణ-తిరుమలగిరి

నాలుగేండ్ల పాటు పదవిలో ఉండి ఒక్కరోజు కూడా దళితులను పట్టించుకోని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజినికి ఎమ్మెల్యే సామేలును విమర్శించేస్థాయి లేదని కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు వంగాల దానియేలు అన్నారు.బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దళితబంధుపై విచారణ జరిపించాలని అంటున్న చైర్‌పర్సన్ రజిని విచారణ జరిపితే ఎవరు దొంగలో బయటపడతారని, దానికి మేము కూడా విచారణ కోరుతామన్నారు.ఆమె దళితబంధులో చేసిన మోసాలను మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ బయటపెడ్తారనే భయంతో అయన చెంత చేరారన్నారు.స్థాయిని మరిచి ఎమ్మెల్యేసామేలును విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు.మళ్లీ ఆమె కౌన్సిలర్‌గా కూడా గెలవదన్నారు.ప్రజల మనిషి అయిన ఎమ్మెల్యే సామేలును విమర్శించడం తగదన్నారు.

'బీఎస్పీని వీడను'

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బహుజనసమాజ్ పార్టీని వీడేది లేదని ఆ పార్టీ మండల ఇన్‌చార్జి రణపంగ శ్రవణ్ అన్నారు.ఇటీవల ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాష్ట్ర అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.ఈ సందర్భంగా బుధవారం మండలకేంద్రంలో రణపంగ శ్రవణ్ మాట్లాడుతూ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ రాజీనామా నేపథ్యంలో మండలంలోని బీఎస్పీ కార్యకర్తలు, నాయకులు అయోమయానికి గురికావాల్సిన అవసరం లేదన్నారు. ఆయన వెంట ఏ పార్టీలోనూ చేరనన్నారు. దొరల జెండాలు మోసే దుస్థితి కరుడుగట్టిన బహుజనకారులకు ఉండదన్నారు.మహనీయులు పూలే, అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తామన్నారు.మండలంలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కోరారు.

వైభవంగా సర్వదేవతామూర్తుల ప్రాణ ప్రతిష్ఠామహోత్సవం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ప్రధానరహదారిపై పునర్నిర్మించిన కోదండ రామాలయంలో సర్వదేవతామూర్తుల ప్రాణ ప్రతిష్ఠా మహోత్సవం అంగరంగ వైభవంగా బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం 10:02 గంటలకు దేవానంద జీయర్‌స్వామి చేతుల మీదుగా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ,మహా కుంభాభిషేకం, సంప్రోక్షణ అనంతరం మహా పూర్ణాహుతి, గర్భాలయ ప్రవేశం చేపట్టారు. ఆలయంలో సీతా, లక్ష్మణ, సమేత కోదండ రాముడు,అన్నపూర్ణ సమేత, బోలా లింగేశ్వరస్వామి,శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీకృష్ణుడు, రామానుజాచార్యులు,ఆంజనేయ స్వామి,వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ కనులపండువగా చేశారు. శ్రీరాముడి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని అనంతరం స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు,మాజీ ఎమ్మెల్యే,బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు.పోలీసులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు.

సీనియర్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు సంతోష్ ఎంపిక

నవతెలంగాణ-కోదాడరూరల్

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు కోదాడ గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారుడు సంతోష ఎంపికైనట్టు గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపకులు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామా నర్సింహారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మార్చి 21 నుండి 24 వరకు అమిత్ నగర్ మహారాష్ట్ర రాష్ట్రంలో జరిగే 70వ సీనియర్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు సంతోష్ ఎంపికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కాసాని జ్ఞానేశ్వర్‌కి, కె.జగదీష్‌యాదవ్, సూర్యాపేట జిల్లా కబడ్డీ అధ్యక్షులు రామచంద్రగౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంతోష్ జాతీయస్థాయికి ఎంపిక కావడం సంతోష దాయకమని సూర్యాపేట జిల్లా కబడ్డీ సీనియర్ క్రీడా కారులు తెలిపారు.ఈ కార్యక్ర మంలో జిల్లా కబడ్డీ సీనియర్ క్రీడాకారులు రవీందర్‌రెడ్డి, రామసాని రమేష్, ఎస్‌కె ఇమామ్, శివనాథ్‌రెడ్డి, ఎం. నాగిరెడ్డి, రమేష్ బాబు, వెంకటొరెడ్డి, నాగరాజు, తిరపయ్య బాగ్దాద్ పాల్గొన్నారు.



గాలికుంటు వ్యాధి నివారణా టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మునగాల

పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు పశువైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే సాముహిక టీకాల కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు వైద్యశాఖ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ డా.పి.పెంటయ్య కోరారు.బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు పోషకులకు అత్యంత ఆర్థికనష్టం కల్గించేది గాలికుంటు వ్యాధి అని చెప్పారు.ఈ వ్యాధిని దేశంలో సమూలంగా నిర్మూ లించడానికి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. మండలంలో టీకాల కార్యక్రమం మందకొడిగా సాగడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సకాలంలో పశువులన్నింటికీ టీకాలు పూర్తిచేయడానికి టీకాల గురించి పశు పోషకులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని సూచించారు.టాంటాం వేయించడం,లేదా మైకుల ద్వారా ప్రింట్, ఎలక్ట్రానిక్, సామాజికమాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహించాలన్నారు. మనిషికి ఆధార్ నెంబర్‌లాగానే పశువులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య కలిగిన చెవిపోగులు ప్రతి పశువుకు ఉండాలన్నారు.చెవిపోగులు ఊడిపోయిన పశువులకు, కొత్తగా పుట్టిన దూడలకు చెవిపోగులు వేసి అట్టి నెంబర్‌ను భారత్ పశుధాన్ యాప్‌లో నమోదు చేయాలని సూచి ంచారు. రైతు పేరు తండ్రిపేరు,చరవాణి,ఆధార్ నెంబర్ నమోదు చేసి రైతు సంతకం తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ భాస్కర్, సిబ్బంది శ్రీను, సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

కోదాడరూరల్ :గాలికుంటు నివారణా టీకాలను తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి నాగేంద్రబాబు అన్నారు. మండల పరిధిలోని రామలక్ష్మీపురం, గణపవరం గ్రామాల్లో పాడి పశువులకు ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమం నిర్వహించారు. టీకాలేసే కార్యక్రమాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల సహాయ సంచాలకులు డాక్టర్ పరిశీలించారు. టీకాలు వేయడంతో పాటు పాడి పశువుల బ్లడ్ శాంపిల్స్ సేకరించారు.184 పశువులకు టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో డా సురేంద్ర, పశు వైద్య సిబ్బంది ఖాన్, హుస్సేన్, శరత్,రైతులు కొప్పుల వెంకటొరెడ్డి,చిన్న వెంకటొరెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.





'మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో పోరాడాలి'

నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ సాయుధపోరాటయోధురాలు మల్లుస్వరాజ్యం స్ఫూర్తితో పోరాడాలని సామాజికతెలంగాణ రాష్ట్ర నాయకులు కొత్తగట్టు మల్లయ్య కోరారు.తిరుమలగిరి మండలకేంద్రంని చౌరస్తాలో బుధవారం మల్లు స్వరాజ్యం వర్ధంతిని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్యతో కలిసి మాట్లాడారు.స్వరాజ్యం నాడు నైజాం దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా రజాకారు పోరాటాలకు వ్యతి రేకంగా వీరోచితమైన పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఆమెకు ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నీరుమాల యాకయ్య, పోరెల్ల లక్ష్మయ్య, కడారి లింగయ్య, నలుగురి రమేష్, కందుకూరి వెంకన్న,దూపటి సోమన్న, చింతకింది సత్తయ్య పాల్గొన్నారు.

చరిత్రను వక్రీకరించే విధంగా రజాకార్ సినిమా

పాలకవీడు : రజాకార్ సినిమా చరిత్రను వక్రీకరించే విధంగా తీశారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ విమర్శించారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఈ చిత్రం మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఉందన్నారు. ఈ సినిమాను ఒక మతం చుట్టూ తిప్పి మరొక మతంపై విషం కక్కే విధంగా ఉందని, వెంటనే బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సాయుధ పోరాటం భారతదేశ చరిత్రలోనే కమ్యూనిస్టుల నేతృత్వంలో జరిగిన అతిపెద్ద తిరుగుబాటుని గుర్తు చేశారు.బ్రిటీష్ పాలనలో లేని హైదరాబాదు సంస్థానం,బ్రిటిష్ వారికి సామంత రాజుగా ఉంటూ నిజాములు పరిపాలించారన్నారు. నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేకంగా, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం జరిగిందని, ప్రజలను భూస్వాములు వెట్టి చేయించుకున్నారని, ప్రజలపై దురాగతాలకు అంతులేకుండా పోయిందన్నారు. మారణహోమాలు, మానభంగాలు, గృహదానాలు, లూటీకి పాల్పడడం, నిత్యకృత్యంగా మారాయని, వీటన్నిటికీ వ్యతిరేకంగా కమ్యూనిస్టులు సాగించిన వీరోచిత పోరాటమే తెలంగాణసాయుధ పోరాటమని తెలిపారు.ఎన్నికలలో ఎత్తుగడలో భాగంగానే పరాయి పాలనలో హిందువులు హింసించబడ్డారని, చరిత్రను వక్రీకరించి చూపిస్తున్నారని ప్రజలు ఎవరు నమ్మరన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | మార్చి 21, 2024 | www.navatelangana.com

29న తైబజార్ వేలంపాట

నవతెలంగాణ-భువనగిరి

మునిసిపాలిటీకి స్థానికంగా లభించే ఆదాయ వనరుల్లో ప్రధానమైన తైబజార్, ఈ ఆర్థిక సంవత్సరం వేలం వేయ్యడంకోసం మున్సిపల్ కమిషన్ రామాంజులరెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను తైబజారు వసూలు చేయడం కోసం దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. 29వ తేదిన ఉదయం 11 గంటలకు స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో వేలం వేస్తున్నట్లు తెలిపారు. బహిరంగ వేలముపాట ప్రారంభ రుసుము రూ.9,58,100 నిర్దేశించినారు. వేలం పాటలో పాల్గొనే వారు ధరఖాస్తు రుసుము రూ.2000 చెల్లించి రసీదు తీసుకోవాలని సూచించారు. బహిరంగ వేలములో పాల్గొనే వారు ధరావత్తు సొమ్ము క్రింద రూ.2,50,000 కమిషనర్, భువనగిరి మున్సిపాలిటి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ తీసుకొని 28వ తేది సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయంలో దరఖాస్తుతో పాటు సమర్పించాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం మున్సిపల్ రెవెన్యూ అధికారికి సంప్రదించాలని సూచించారు.

ఆలయ భూమి పూజలో ఎమ్మెల్యే బీర్ల

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పురపాలక సంఘంలోని బహదూర్ పేట గ్రామంలో దుర్గమ్మ తల్లి ఆలయ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. భూమి పూజకు విచ్చేసిన ఐలయ్యకి గ్రామ ప్రజలు శాలువాతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తిరందాసు గోపి స్ఫూర్తితో బీజేపీని ఓడిద్దాం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ
- జిల్లా వ్యాప్తంగా తిరందాసు గోపి 7వ వర్ధంతి కార్యక్రమాలు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి


భూదాన్‌పోచంపల్లి..

కార్మిక ఉద్యమ నేత, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నిరంతర ప్రజా ఉద్యమాలకు దిక్సూచి అమరజీవి తిరందాసు గోపి స్ఫూర్తితో మతోన్మాద బీజేపీని ఈ ఎన్నికల్లో ఓడిద్దామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. బుధవారం తిరందాసు గోపి ఏడవ వర్ధంతి కార్యక్రమాన్ని సీపీఐ(ఎం) మండల కార్యాలయంలో భూదాన్ పోచంపల్లి మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి


భువనగిరి..

పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సింహ్మ మాట్లాడుతూ.. చిన్ననాటి నుండి తిరందాసు గోపి ఎర్రజెండా చేతబట్టి దున్నేవాడికే భూమి నినాదంతో పోరాటాలు, సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి ముందుండి పోరాడిన గొప్ప నాయకుడని అన్నారు. మరో మారు బిజెపి దేశంలో గెలిస్తే మన భారత రాజ్యాంగము మన హక్కులు మన చట్టాలు తన ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తం కూడా దెబ్బతింటాయని అందుకనే ఈ దేశంలో మరోమారు బీజేపీ అధికారంలో రాకుండా అన్ని వర్గాల ప్రజలు బిజెపికి ఇప్పుడు జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో ఓటు వేయకుండా చిత్తుచిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పాలని నర్సింహ్మ పిలుపునిచ్చా. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి లావుడియా రాజు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, మండల పట్టణ కమిటీ సభ్యులు,నెల్లికంటి జంగయ్య, దుబ్బాక జగన్, గూడూరు కృష్ణారెడ్డి, నాయకులు యాదగిరి,బాను తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి: కార్మికుల హక్కుల కోసం కడవరకూ పాటుపడిన నాయకుడు తిరందాసు గోపి అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ జిల్లా కార్యదర్శి తిరందాసు గోపి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. తిరందాసు గోపి చిన్నతనం నుండే విద్యార్థి ఉద్యమంలో భాగస్వామ్యమయి రామన్నపేట డివిజన్‌లో అనేక పోరాటాలకు సారద్యం వహించారన్నారు. ఇండ్లు లేని పేదలకు ఇండ్లు ఇవ్వాలని, రైతు కూలీల సమస్యలపై ప్రజలను కూడగట్టి పాలకులపై ప్రశ్నలవర్షం కురిపించాడన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ యంపిపి నాగటి ఉపేందర్,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు, జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, బందెల భిక్షం, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, భూడిద భిక్షం,బీంపాక ప్రశాంత్, గట్టు నర్సింహ్మ, తుర్కపల్లి


భువనగిరి..

నరేష్, గంటెపాక శ్రీకృష్ణ పాల్గొన్నారు.

తిరందాసు గోపి ఆశయ సాధనకై పునరంకితమవుదామని తిరందాసు గోపి విజ్ఞాన కేంద్రం ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు గద్దె నర్సింహ్మా కొండమడుగు నర్సింహ్మలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక భువనగిరి జిల్లా కేంద్రంలోని తిరందాసు గోపి గ్రంథాలయంలో తిరందాసు గోపి ఏడవ వర్ధంతి సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరు మల్లేశం, సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి లావుడియా రాజు, తిరందాసు గోపి ట్రస్టు సభ్యులు కొలుపుల వివేకనందు, నాయకులు బందెల ఎల్లయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్: అమరజీవి తిరందాసు గోపి చిన్నతనం నుండి విద్యార్థి, యువజన ఉద్యమంలో కీలకపాత్ర పోషించి, సీపీఐ(ఎం) నిర్మాణంలో రాష్ట్ర కమిటీ సభ్యునిగా, కార్మికసంఘం నేతగా అనేక ఉద్యమాలు నిర్వహించి, పార్టీ క్యాడర్‌ను ఉద్యమాల


చౌటుప్పల్..

వైపు నడిపించడంలో గోపి కీలకపాత్ర పోషించారని, ఆయన ఆశయ సాధన కోసం రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాదంపై పోరాటం సాగించి బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దోనూరు నర్సిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో తిరందాసు గోపి అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన స్టడీ సర్కిల్‌లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం)కు ప్రజలు ఓటు వేసి గెలిపించాలని, ప్రజా ఉద్యమాలను బలపర్చాలని, ప్రజల తరపున పోరాడే సీపీఐ(ఎం)ను పార్లమెంట్‌కు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండలకార్యదర్శి గంగదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, ఎమ్‌డి.పాషా, గడ్డం వెంకట్, స్టడీ సర్కిల్ బాధ్యులు అవ్వారు గోవర్ధన్, తడక మోహన్, మండలకార్యదర్శివర్గ సభ్యులు బొజ్జ బాలయ్య, రాగీరు కృష్ణయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: కార్మికుల హక్కుల సాధన కొరకు సూపర్‌గా కుండా పని చేసిన కమ్యూనిస్టు యోధుడు తిరందాసు గోపి అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ ఇక్బాల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) నాయకుడు


బీబీనగర్..

తిరందాసు గోపి ఏడవ వర్ధంతి సభను సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎ ఇక్బాల్ మాట్లాడారు. ఈ ఎన్నికలలో సీపీఐ(ఎం) అభ్యర్థిగా ఎండి జహంగీర్ గెలుపు కోసం అందరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్, సిఐటియు జిల్లా నాయకులు మోరిగాడి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జూకంటి పౌలు, ఘనగాని మల్లేష్, తాళ్లపల్లి గణేష్, చేన్న రాజేష్, బొమ్మకంటి లక్ష్మీనారాయణ ,భువనగిరి గణేష్, కటకం సుదర్శన్, వడ్డేమాన్ బాలరాజు, మొరిగాడి అశోక్, మోరిగాడి అంజయ్య, బొప్పిడి యాదగిరి, మొగిలిపాక కృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు ఈర్ల ముత్యాలు, బోడ హనుమంతు, శివ, ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మచ్చలేని ఉద్యమ నాయకుడు తిరందాస్ గోపన్న అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అన్నారు. గోపి ఏడవ వర్ధంతి సందర్భంగా బీబీనగర్ పట్టణ


ఆలేరుటౌన్..

కేంద్రంలో బ్రాహ్మణపల్లి కుడలి వద్ద ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి దేవేందర్ రెడ్డి, నాయకులు బండారు శ్రీరాములు, రాజు, మందకిరణ్, కట్టా శేఖర్, జంగయ్య, మహేష్, శంకర్, శ్రీను, సయ్యద్ జలీల్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థిగా ఎండి. జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థిగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి .జహంగీర్‌ను రాష్ట్ర కమిటీ బుధవారం ప్రకటించింది. వారి స్వగ్రామం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామం. వ్యవసాయ కూలీల కుటుంబంలో మహబూబ్‌అలీ, బీజన్‌బీలకు 1970లో జహంగీర్ జన్మించారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన జహంగీర్ విద్యార్థి దశ నుండే ఎస్ఎఫ్ఐలో చేరి, డీవైఎఫ్ఐ ఇతర ప్రజా సంఘాలతో పాటూ పార్టీ పూర్తికాలం కార్యకర్తగా పనిచేస్తున్నారు. తండ్రి మహబూబ్ అలీ వామపక్ష ఉద్యమంలో భాగంగా జొన్నల లారీని అడ్డగించి ప్రజలకు వాటిని పంచిన వ్యక్తిగా, పోలీసుల నిర్బంధాలను ఎదుర్కొన్న తన తండ్రి జహంగీర్ మనసులో తనదైన ముద్ర వేశారు. దీంతో అతను వామపక్ష భావజాలం వైపు మరలడానికి అదొక కారణంగా పేర్కొనవచ్చు. తన స్వగ్రామమైన మునిపంపుల గ్రామానికి సర్పంచ్‌గా పనిచేసి ప్రజల మన్ననలు పొందారు.

ఉద్యమాలే ఊపిరిగా..

ఎండి.జహంగీర్ ఉద్యమాలే ఊపిరిగా ప్రజా సమస్యలను గుర్తించడం వాటి పరిష్కారం కోసం ప్రజలను చైతన్యవంతం చేయడం, ప్రభుత్వం, అధికారులపై, ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తీసుకురావడానికి ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం ఆయన దినచర్య. ప్రస్తుతం సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం జిల్లా వ్యాప్తంగా తన బృందంతో కలిసి పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. గంధమల్ల రిజర్వాయర్‌ను నిర్మించాలని, ఈ ప్రాంత రైతులకు సాగునీరు ప్రజలకు తాగునీరు అందించాలని, మూసి కాలువల ప్రక్షాళన, బునాదిగాని, పిలాయిపల్లి కాలువ, ధర్మారెడ్డి కాల్వల కోసం, ఎయిమ్స్‌లో వైద్య సౌకర్యాలు అందించాలని, బస్వాపురం ప్రాజెక్టు పూర్తి చేయాలని, భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించాలని అనేక పోరాటాలు నిర్వహించారు. పరిశ్రమల కాలుష్యంపై స్థానిక యువతకు స్థానికంగా ఉద్యోగం కల్పించాలని, భువనగిరి రైల్వే స్టేషన్‌లో రైళ్ల నిలిపివేత కోసం, రవాణా సదుపాయాలు మెరుగుపరిచే విధంగా బస్సులు ఏర్పాటు చేయాలని, రోడ్ల మౌలిక సదుపాయాలు, భువనగిరి కోట అభివృద్ధి రోడ్డు వెడల్పు నిర్వహించిన పోరాటాల్లో పాల్గొన్నారు. కార్మిక, కర్షక, సంఘటిత అసంఘటిత కార్మికుల హక్కుల కోసం పనిచేశారు. ప్రజానాట్యమండలి కళాకారుడిగా పనిచేయడంతో ఈ ప్రాంత చరిత్ర, ప్రజా సంస్కృతి కళారూపాలపై, ప్రజల ఆర్థిక, రాజకీయ, సామాజిక స్థితిగతులపై అవగాహన కలిగి ఉన్న వ్యక్తి. దేవాదాయ భూముల పరిరక్షణ కోసం, అటు వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం నిర్వహించిన ఉద్యమాల్లో పాల్గొన్నారు.

ఎండి.జహంగీర్ పూర్తి వివరాలు...

పుట్టిన తేదీ: 1970 జూన్ 2న మునిపంపుల గ్రామం, రామన్నపేట మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా. తల్లిదండ్రులు:మహబూబ్‌అలీ, బీజన్ బీ, ఇద్దరు కుమారులు
వ్యవసాయ కూలీ కుటుంబం, జీవనాధారం: (చిరు హోటల్),
చదువు: పీజీ (కాకతీయ యూనివర్సిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్) బీఏ బావాన్స్ న్యూ సైన్స్ కాలేజ్ (నారాయణగూడ 1989 - 91)
సీపీఐ(ఎం) సభ్యత్వం 1988, (35సంవత్సరాలు)
పార్టీ పూర్తి కాలం కార్యకర్త: 1992(32 సంవత్సరాలు)
మునిపంపుల గ్రామ సర్పంచ్ 1995-2000 సంవత్సరంలో)
1992లో చదువు వెలుగులో పనిచేశారు
(సాక్షరత ఉద్యమం జిల్లా కో-డైరెక్టర్ గా పనిచేశారు)
1989 నుండి 91 వరకు ఎస్ఎఫ్ఐ నగర ఉద్యమంలో పనిచేశారు
1992 చదువు వెలుగు (ప్రజానాట్యమండలి) లో పని చేశారు
1993 డీవైఎఫ్ఐ రామన్నపేట డివిజన్ కార్యదర్శిగా చేశారు
1997 సీపీఐ(ఎం) రామన్నపేట డివిజన్ కార్యదర్శిగా చేశారు
2010 సీపీఐ(ఎం) నకిరేకల్ డివిజన్ కార్యదర్శిగా చేశారు
2016 నుండి సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా చేస్తున్నారు.



పిచ్చుకలపై విద్యార్థులకు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థల్లో బుధవారం ప్రపంచ పిచ్చుక(స్పారో)ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, ఛైర్మన్ కేవీబీ కృష్ణారావులు విద్యార్థులకు పిచ్చుకలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎండాకాలంలో నీరు అందక దాహంతో అల్లాడుతున్న పక్షులకు ఇండ్లల్లో చిన్నచిన్న పాత్రల్లో నీటిని ఉంచాలని సూచించారు. అనుకూలమైన స్థలంలో ప్రతిరోజూ నీటిని పెట్టాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్య కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



భగత్ సింగ్ ఇచ్చిన ప్రేరణతో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్య కాషాయీకరణకు, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా కార్యదర్శి బేజాడి కుమార్, పిడిఎస్‌యూ జిల్లా నాయకులు రాచకొండ ఉదయ్ పిలుపునిచ్చారు. ఈ నెల 15నుండి 30వరకు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల వర్ధంతి సభల పిలుపుతో భాగంగా ఆలేరులోని ఎస్సీ హాస్టల్లో వర్ధంతి సభ నిర్వహించి భగత్ సింగ్, రాజగురు, సుఖదేవుల చిత్రపటానికి పుష్పగుచ్చాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుమార్, ఉదయ్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దుర్గప్రసాద్, శివమణి, లోకేష్, సన్నీ, రాకేష్, అభిషేక్, తేజ ,సుదర్శన్, వాసు, నవనీత్, మోక్షిత్, ఉదయ్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

రైలుకింద పడి మహిళ మృతి

నవతెలంగాణ-బీబీనగర్



రైలు కిందపడి మహిళ మృతి చెందిన ఘటన మంగళవారం అర్ధరాత్రి బీబీనగర్ రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు నలభై సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని మహిళ రైలు కింద బడి మృతి చెందింది. మరణించిన మహిళ ఆనవాళ్లు తెలుపు రంగు చీర పూలతో కలదని పసుపు కలర్ జాకెట్ ధరించి ఉన్నట్లు తెలిపారు. హిందూ మహిళ లాగా కనిపిస్తుందని అన్నారు. ఎవరైనా గుర్తించి ఆచూకీ తెలిసినచో భువనగిరి రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎం. సత్యనారాయణ కు సంప్రదించాలని తెలిపారు. మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రిలో భద్రపరిచినట్లు తెలిపారు.

బీఆర్ఎస్‌లో జిట్టా లొల్లి

- ఎంపీ టికెట్ కేటాయించకపోవడంపై అసంతృప్తి
- వివక్షత చూపుతున్నారంటూ ఆవేదన

నవతెలంగాణ- భువనగిరి



భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్లమెంటు టికెట్ కోసం తెలంగాణ ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి సీటు కోసం ప్రశ్నిస్తున్నారు. అయితే భువనగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థిగా బీసీలకు కేటాయించాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. శాసనసభ ఎన్నికల ముందు బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన జిట్ట బాలకృష్ణారెడ్డిని మంత్రులు హరీష్ రావు, కేటీఆర్‌లు పలుమార్లు ఫోన్ చేసి బీఆర్ఎస్‌లో చేరాలని ఒత్తిడి తెచ్చి రాయబారం నడిపినట్టుగా తెలుస్తోంది. రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవిలోకి తీసుకుంటామని కూడా హామీ ఇచ్చినట్టు సమాచారం. ప్రస్తుతం రానున్న ఎన్నికలలో ఎంపీ సీటు ఇస్తామని ఆశ చూపినట్టు తెలుస్తోంది. అయితే తాను బీఆర్ఎస్‌లో తీవ్రంగా నష్టపోయానని తిరిగి చేరనని చెప్పినా వారు పలు అంశాలను ప్రస్తావిస్తూ ఈసారి అలాంటిది జరగదని హామీ ఇచ్చినట్లు సమాచారం. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లో మంచి స్థానం వస్తుందని చెప్పినా బీఆర్ఎస్ నేతల ఒత్తిడి మేరకు, పాత పరిచయాలు బీఆర్ఎస్‌లో ఉన్న తెలంగాణ ఉద్యమ కారుల సన్నిహితంతో ఎట్టకేలకు జిట్టా బాలకృష్ణారెడ్డి కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరారు. ప్రస్తుతం ఎంపీ టికెట్‌పై స్పష్టత ఇవ్వకపోవడంతో జిట్టా బాలకృష్ణారెడ్డి హైదరాబాదులోని అమరవీల స్థూపం వద్ద నిరసన తెలిపినట్లు సమాచారం. ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్‌కు భువనగిరి ఎంపీ పార్లమెంట్ స్థానాన్ని కేటాయించనున్నట్లు సమాచారం. దీంతో జిట్టా బాలకృష్ణారెడ్డి తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. 14 ఏళ్ల పాటు దూరంగా ఉండి వారి ఒత్తిడి మేరకు చేరితే ఇలాంటి వివక్షత చూపుతారా అంటూ తన సన్నిహితుల మధ్య వాపోయినట్లు తెలిసింది. తెలంగాణ ఉద్యమంలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి నష్టపోయిన జిట్టా బాలకృష్ణారెడ్డికి నేటి వరకు పదవి దక్కకపోవడం బాధాకరం అని ఆయన అనుచరులు తెలంగాణ ఉద్యమకారులు పేర్కొంటున్నారు. కాంగ్రెస్, బీజేపీలో వచ్చిన వివాదాల మాదిరిగానే బీఆర్ఎస్‌లోనూ అసంతృప్తులు మొదలయ్యాయి.

బ్రహ్మోత్సవాల కరపత్రం విడుదల చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ప్రముఖ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని బుధవారం భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి విడుదల చేశారు. అదే విధంగా ఉత్సవాలలో భాగంగా స్వామివారి తిరుకల్యాణ మహోత్సవంలో పాల్గొననున్నట్టు తెలిపారు. కల్యాణానికి దంపతులకు చేనేత పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఛైర్మెన్ అంకం వినోద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవ కుమార్ , స్థానిక 10వ వార్డు కౌన్సిలర్ మోటే రజితరాజు, దేవాలయ ధర్మకర్తలు మోటి మహేష్ చేరాల సుధీర్ వేషాల మురళి కూరపాటి బాబు నాగయ్య సుభాష్ ముత్యాలు రాములు కావ్య బాలకృష్ణ ముత్యాలు ముత్యాలు వెంకటేశం శివకుమార్ కుమార్ చేరాల శ్రీకాంత్ సత్యనారాయణ గణేష్ శ్రీకాంత్ కే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదామని పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. మండలంలోని యాసోజి గూడెంలో బుధవారం భగత్ సింగ్ 93వ వర్ధంతి పోస్టర్లను విడుదల చేసి వారు మాట్లాడారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భారతదేశ విముక్తి కోసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం తమ విలువైన ప్రాణాలను భారత జాతికి అంకితం ఇచ్చారు. ఉరితాడును ముద్దాడి అమరులయ్యారు. భగత్ సింగ్,రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో యువత యువజన పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడిదారీ విధానానికి, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం దోపిడీ, పీడన లేని నూతన వ్యవస్థ కోసం యువతీ యువకులు తిరుగుబాటుకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్‌ల వర్ధంతులను పి.డి.ఎస్.యూ.-పి.వై.ఎల్. ఆధ్వర్యంలో గ్రామగ్రామాన, వాడవాడనా జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ నాయకులు గూడెం నరేష్, గొల్లపల్లి రాజు, కొండే బీరయ్య ఆసర్ల స్వామి, బర్ల పరుశు రామ్, గూడెం నరసింహులు ,గూడెం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రీశున్ని దర్శించుకున్న గవర్నర్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని నూతనంగా నియమితులైన రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కుటుంబ సమేతంగా బుధవారం దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం పూర్ణకుంభంతో గవర్నర్‌కు అర్చకులు స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేశారు. గవర్నర్‌కు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వాకటి కరుణ నరసింహస్వామి చిత్రపటాన్ని బహుకరించగా ఈవో ప్రసాదాల్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం మొత్తం కలియతిరిగిన గవర్నర్ విసిటర్స్ బుక్‌లో తన అనుభవాల్ని రాశారు. రాతి శిలతో చెక్కిన నిర్మాణం అద్భుతంగా ఉందన్నారు. తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని దేవున్ని కోరుకున్నట్లు వెల్లడించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్లను నియమించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్‌లను నియమించాలని పెద్ద కందుకూరు మాజీ సర్పంచ్ సీసా మనోహర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆలేరు పట్టణంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దృష్టి సారించడం హర్షనియమన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో గత పది సంవత్సరాల నుండి అటెండర్లు లేక విద్యార్థులతో పాఠశాల గంట కొట్టిస్తున్నారన్నారు. అటెండర్‌తో పాటు, పారిశుద్ధ్యం కొరకు సిబ్బందిని నియమించాలని కోరారు. ప్రతి మండలానికి ఒక ఎంఈఓను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ద్వారా తీసుకువెళ్తామన్నారు.

ఆందోల్ మైసమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయ హుండీ లెక్కింపు బుధవారం నిర్వహించారు. ఆందోల్ మైసమ్మ దేవాలయం 43 రోజులకు గాను హుండీ ఆదాయం రూ.2 లక్షల 26 వేల 275 కానుకగా వచ్చినాయని దేవాలయ కార్యనిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా దేవదాయ శాఖ సహాయ కమిషనర్ కే మహేందర్ కుమార్ దేవాలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అల్పాహారం పంపిణీ



నవతెలంగాణ-నల్గొండటౌన్
గాదే కావ్య శ్రీ జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని శాంతి మహిళా మండలి వృద్ధాశ్రమం లో జనయే శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం వృద్ధులకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ జిల్లా మాజీ అధ్యక్షులు గాదే నరసింహ మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలకు అన్నదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారులు జజాల కృష్ణ, వృద్ధాశ్రమం నిర్మాకురాలు పిచ్చమ్మ కోట సైదులు, బచ్చలకూరి రాధాకృష్ణ, ఉదయ్ కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో సెకండ్ ఏఎన్ఎంల నిరసన

నవతెలంగాణ-రాజాపేట
గత రెండు నెలలుగా వేతనాలు మంజూరు కాకపోవడంతో న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సెకండ్ ఏఎన్ఎంలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం ఎస్ఎస్సి పరీక్షా సెంటర్లో రాజాపేటలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలు మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా ఎన్‌హెచ్ఎం స్కీంలో సెకండ్ ఏఎన్ఎంలుగా కొనసాగుతున్నట్లు చెప్పారు. ఈనెల 22వ తేదీ నుండి సమ్మె చేస్తున్నట్లు వినతి పత్రాలు అందజేసినట్లు చెప్పారు.

అటవీభూమి హద్దులను పటిష్టంగా ఏర్పాటు చేయాలి

- అటవీ పరిరక్షణ కమిటీ సమావేశం
- కలెక్టర్ ఎస్.వెంకట్రావు



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్
అటవీ భూమి హద్దులను పటిష్టంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. బుధవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి అటవీ పరిరక్షణ కమిటీ సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చింతలపాలెంలో ఉన్న డిస్-రిజర్వ్ చేయబడిన భూమి, ఫీల్డ్ రిజర్వ్ చేయబడిన భూములను గుర్తించి వాటికి సరిహద్దులు పెట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అటవీ భూములకు హద్దులు లేకపోవడంతో గ్రామస్తులు అటవీ భూమిని ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని,ఫారెస్ట్, రెవెన్యూ, పోలీస్ అధికారులు అటవీ భూముల సంరక్షణపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.జాయింట్‌కలెక్టర్, రెవెన్యూ, సర్వే అధికారులతో సమావేశం నిర్వహించి అటవీ రెవెన్యూ ప్రాంతాలను గుర్తించి సరిహద్దులను నిర్ణయించాలన్నారు.ప్రభుత్వ భూమిని గుర్తించి క్షేత్రస్థాయిలో సమస్యను పరిష్కరించాలని సూచించారు. కృష్ణానదిలోని మట్టిని అక్రమంగా తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయాలని, వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పన్నులు చెల్లించకుండా, అనధికారికంగా నడిచే వాహనాలపై చర్యలు తీసుకోవాలని సూర్యాపేట ఆర్డీవో సురేష్‌రెడ్డిని ఆదేశించారు.జాన్‌పహాడ్ దగ్గరలో ఉన్న పసుపు బోర్డు అటవీప్రాంతంలో సాగర్ కాలువకు ఇరువైపులా ఉన్న అటవీభూములలో సాగర్ నీటిని అక్రమంగా తరలించి అటవీ భూముల ఆక్రమణకు ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రాహుల్‌హెగ్డే, జాయింట్ కలెక్టర్ రెవెన్యూ బీఎస్ లత, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, డీటీడబ్ల్యూఓ శంకర్, ఆర్డీవో సురేష్‌రెడ్డి, జిల్లా మైనింగ్ అధికారి సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ హాస్టల్ వర్కర్ల నియామకంలో ...
అక్రమాలపై విచారణ చేయాలని వినతి



నవతెలంగాణ -దేవరకొండ
నల్లగొండ జిల్లా బీసీ సంక్షేమ హాస్టల్ వర్కర్ల నియామకంలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నల్గొండ అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్,కంభంపాటి శంకర్ మాట్లాడుతూ జిల్లాలో బీసీ సంక్షేమ హాస్టల్ లో వర్కర్ల సమస్య విపరీతంగా వుందని హాస్టల్ లో విద్యార్థుల సంఖ్య వున్నా దగ్గర వర్కర్లు అవసరం ఉందని చాలా సార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం గ్రామీణ ప్రాంతాల్లో నుంచి హాస్టల్ లో చేరిన విద్యార్థుల చదువులు ప్రశ్నార్థకంగా మారాయన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ శాఖ లో వర్కర్ల విషయంలో జరిగిన అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ అయినా ఏబీసీడబ్ల్యూఓ కృష్ణవేణిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్ నాయక్,బుడిగ వేంకటేష్, అక్మాల్,తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా రైతులకు ఒరిగింది శూన్యం

- మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-హుజూర్‌నగర్
ఉమ్మడి జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ జిల్లాలోని రైతాంగానికి చేకూరిన ప్రయోజనమేమీ లేదని మాజీమంత్రి ,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం పట్టణంలోని శ్రీలక్ష్మీఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. జిల్లాలో రబీలో సుమారు మూడు లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతులు ఆర్థికంగా పెద్దఎత్తున నష్టపోతున్నప్పటికీ మంత్రులు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు.నీళ్లు ఇవ్వలేని స్థితిలో ఉన్నారన్నారు.12 రోజులపాటు సాగర్ నీళ్లు ఖమ్మం జిల్లాకు తరలిపోతున్నప్పటికీ ప్రభుత్వం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడలేదని ఆయకట్టు రైతులకు నీరు ఇవ్వలేకపోయారన్నారు. వంద రోజుల్లో ఏ ఒక్క రోజు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల గురించి ఆలోచించలేదన్నారు. రైతుబంధు డబ్బులు నేటికీ రెండెకరాలు దాటి ఇవ్వని పరిస్థితి ఉందని ధ్వజమెత్తారు.గ్రామాల్లో ఇప్పటికే కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తదుపరి 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేయలేకపోయిందన్నారు.కాళేశ్వరం మూడు పిల్లర్లు కుంగిపోతే భూతద్దంలో చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నీళ్లు ఇచ్చి పంటలను కాపాడలేకపోయిందన్నారు.రూ.35 వేల కోట్ల ఆదాయం ఉంటే రైతుబంధు రుణమాఫీ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.హామీల అమల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.కాంగ్రెస్ మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదన్నారు.ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం విధానాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.బీఆర్ఎస్ నుండి ఒక్కరో ఇద్దరో నాయకులు పోయినంత మాత్రాన పార్టీకి వచ్చే నష్టమేమీలేదని, కార్యకర్తలు అధైర్యపడొద్దన్నారు.పంటలు ఎక్కువగా పండితే రైతులకు బోనస్ ఇవ్వవలసి వస్తుందని ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు ఏ విధంగా చూసినా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేయలేకపోయిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తిప్పన విజయసింహారెడ్డి,కంచర్ల భూపాల్‌రెడ్డి ,కోటిరెడ్డి, హుజూర్‌నగర్ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి,జగన్‌నాయక్,హుజూర్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మెన్, నేరేడుచర్ల ,పాలకవీడు, గరిడేపల్లి, మఠంపల్లి, మేళ్లచెర్వు మండలాల అధ్యక్షులు అంజిరెడ్డి,కృష్ణానాయక్, పెరుగు పిచ్చయ్య, బసవయ్య ,అప్పిరెడ్డి,సైదులు, కడియం వెంకట్‌రెడ్డి, దొడ్డ నర్సింహారావు, రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు సగం సీట్లు ఇవ్వాల్సిందే

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం
ప్రస్తుతం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు బీసీలకు సగం లోక్‌సభ స్థానాలను కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సామాజిక న్యాయం, రాజకీయ సమానత్వం పాటిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో బీసీలకు సగం పార్లమెంటు స్థానాలు కేటాయించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సూచించారు. వారసత్వ, కుటుంబ, అగ్రకుల రాజకీయాలు మానుకోవాలన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో 60 శాతం పైగా ఉన్న బీసీలకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాల్లో బీసీలకు 8 పార్లమెంటు స్థానాలు కేటాయించాలని అలాగే బీసీలకు జనాభా అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో సీట్లు కేటాయించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సూరివి యాదయ్య గౌడ్, వీరమల్ల కార్తీక్ గౌడ్ ,గణం నరసింహ, వరికుప్పల మధు, లక్ష్మణ్‌గౌడ్, చరక సత్తమ్మ,, బీసీ నాయకులు గురుజ నరసింహ గౌడ్, శ్రీకాంత్, భరత్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్‌పై నెగ్గిన అవిశ్వాసం



నవతెలంగాణ-తిరుమలగిరి
తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్‌తో పాటు వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డిపై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది.దీంతో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పట్టువదలని విక్రమార్కునిలా అవిశ్వాసం నెగ్గేంతవరకు ఓటింగ్‌లో పాల్గొని కౌన్సిలర్లను కంటికి రెప్పలా కాపాడుకున్నారు.బుధవారం సూర్యాపేట ఆర్డీవో వేణు మాధవరావు మున్సిపల్ కమిషనర్ సమక్షంలో తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.ఈ తీర్మానంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు చెందిన కౌన్సిలర్లు చైర్‌పర్సన్, వైస్‌చైర్మెన్లపై అవిశ్వాసాన్ని ప్రవేశపెట్టి విజయం సాధించారు.చైర్‌పర్సన్, వైస్‌చైర్మెన్ ఇద్దరూ బీఆర్ఎస్‌కు చెందినవారు కావడంతో చర్చనీయాంశంగా మారింది.మున్సిపాలిటీలో మొత్తం 15 మంది కౌన్సిలర్ సభ్యులకుగాను 12 మంది సభ్యులు చైర్‌పర్సన్ రజినిపై అవిశ్వాసానికి చేతులు లేపగా అవిశ్వాసం నెగ్గింది. మున్సిపాలిటీలో 15 మంది సభ్యలకు బీఆర్ఎస్ కౌన్సిలర్లు10 మంది, కాంగ్రెస్ కౌన్సిలర్లు ఐదుగురు కాంగ్రెస్ నుండి ఒకరు బీజేపీకి వెళ్లిపోగా నలుగురు కాంగ్రెస్ కౌన్సిలర్స్. అవిశ్వాస తీర్మానంతో బీఆర్ఎస్ చెందిన చెందిన చైర్‌పర్సన్,వైస్‌చైర్మెన్, మరో కౌన్సిలర్‌తో కలిపి ముగ్గురు తప్ప మిగిలిన బీఆర్ఎస్, ,కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లంతా ఏకమై రజినిపై అవిశ్వాసం పెట్టారు.12 మంది అవిశ్వాసానికి చేతులు లేపగా అవిశ్వాసం సులభంగా నెగ్గింది. అనంతరం మధ్యాహ్నం రెండు గంటల తర్వాత వైస్‌చైర్మెన్ ఎస్.రఘునందన్‌రెడ్డిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా చైర్‌పర్సన్‌కు చేతులెత్తిన విధంగానే 12 మంది కౌన్సిలర్లు రఘునందన్‌రెడ్డిపై అవిశ్వాసానికి చేతులెత్తగా వైస్ చైర్మెన్‌పై అవిశ్వాసం నెగ్గింది. ఈ సమావేశానికి ఎక్స్‌అఫిషియల్ సభ్యుడిగా ఎమ్మెల్యే మందుల సామేలు కూడా హాజరయ్యారు.మున్సిపాలిటీలో చైర్‌పర్సన్‌పై పెట్టిన అవిశ్వాసం నెగ్గిందని ఆర్డీవో వేణు మాధవరావు ప్రకటించడంతో కాంగ్రెస్ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశాయి.

వింత వ్యాధితో సంచరిస్తున్న వీధి కుక్కలను పట్టుకోండి



నవతెలంగాణ-నల్లగొండటౌన్
పట్టణంలో వింత రోగాలతో వీధుల్లో సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వీధి కుక్కలను మున్సిపల్ వారు పట్టుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య కోరారు. బుధవారం 11వ వార్డు ఆ పార్టీ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు ఆన్లైన్లో దరఖాస్తు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 11వ వార్డు అర్జున్ కాలనీ కతాల్ గూడెంలో గత నెల రోజులుగా వీధిలో సంచరిస్తున్న కుక్కలకు వణుకుడి రోగం వస్తున్నదన్నారు.. రోగాలు వచ్చిన కుక్కలు పిల్లలను కరిస్తే మరణాలు సంభవించే ప్రమాదం ఉన్నదన్నారు. రోజు రోజుకు వీధి కుక్కల సంఖ్య పెరిగిపోతున్నది అనేక మార్లు కుక్కలను పట్టుకపోవాలని మున్సిపల్ వారికి విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యురాలు దండంపల్లి సరోజ, శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, సభ్యులు యాదయ్య, మారయ్య, కృష్ణ, ఎల్లమ్మ, నగేష్, ధనమ్మ,తదితరులు ఉన్నారు.

చిన్నగౌరాయపల్లిలో ఎన్ఎస్ఎస్ క్యాంప్



నవతెలంగాణ-ఆలేరుటౌన్
మండల కేంద్రంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 వాలంటీర్లు బుధవారం చిన్నగౌరాయపల్లి ప్రాథమిక పాఠశాలలో వారం రోజులపాటు జరిగే ఎన్ఎస్-ఎస్ క్యాంపు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ కమటం రమేష్ అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ విద్యార్థులు వాలంటీర్లు సమాజసేవ భావాన్ని పెంపొందించుకోవడం, ఈ దేశం పట్ల భక్తి కలిగి ఉండటం, వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ వంటి సద్గుణాలు అలవడతాయన్నారు. ముఖ్య అతిథిగా ప్రముఖ విద్యావేత్త మరియు రాజకీయవేత్త కొల్లూరి రాజయ్య పాల్గొని మాట్లాడారు. అనంతరం ప్రోగ్రాం అధికారి సింగం అనిల్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థిని , విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

పలు గ్రామాల్లో ఏకాదశి నగర సంకీర్తన

నవతెలంగాణ-రాజాపేట
ఏకాదశి పర్వదినం సందర్భంగా బుధవారం రాజపేట మండలంలోని పలు గ్రామాలలో ప్రత్యేక పూజలు నగర సంకీర్తన కార్యక్రమాలు భక్తులు అధిక సంఖ్యలోపాల్గొని నిర్వహించారు. రాజపేటలో శ్రీరామకృష్ణ సాయి మందిరంలో, రఘునాథపురం, చల్లూరు, కాల్వపల్లి, గ్రామాలలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం రాజాపేటలో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ బల్ల దామోదర్, ఆడెపు శేఖర్, నంగునూరు సోమయ్య, బిర్రుశ్రీనివాసులు, సట్టు నానీ, కూనూరు బిక్షపతి, పెద్ది సంతోష్ కుమార్, వేముల శ్రీమాన్, ఉప్పల రమేష్, తదితరులు వున్నారు. భావానంద అష్టక పఠణం ద్వారా కలిగే మంచిని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు. దేవతమూర్తులకు పూల మాలల అలంకరణ తాత ప్రసాదధాత రాజపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన నంగునూరు వెంకటేష్ గౌడ్, నిర్మల వారి కుటుంబ సభ్యులు మణికంఠ, శివ కుమార్, సన్విత్‌లు ఈ సందర్భంగా వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి



నవతెలంగాణ-కొండమల్లేపల్లి
దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఊటుకూరి వేమన్ రెడ్డి కోరారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం వెనుకబడినటువంటి గిరిజన ప్రాంతమని ఎమ్మెల్యే బాలు నాయక్ గత మూడు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా కొనసాగుతూ 35 సంవత్సరాల నుంచి పేద ప్రజల అభివృద్ధి కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తూ ప్రజల అభిమానాన్ని పొందారని పేర్కొన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే ఎమ్మెల్యే నేనా బాలు నాయక్ కు వెంటనే మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ టౌన్ అధ్యక్షులు కైసర్ ఖాన్, పెద్దిశెట్టి సుధాకర్, నీలం శ్రీనివాస్ యాదవ్, వస్కులా బక్కలయ, కోట్ల జగదీష్, బోడ అశోక్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి



నవతెలంగాణ-నకిరేకల్
వడ్డెర కులస్తుల కోసం ప్రత్యేకంగా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ నకిరేకల్ వడ్డెర కులస్తులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశమును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాదిగా వడ్డెర కులస్తులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించినట్లయితే కొంతవరకు అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు కొడిదల శ్రీనివాస్ ,ఆలకుంట్ల బుచ్చయ్యకుంచ0 వెంకన్న ఆలకుంట్ల సైదులు, కోడిదల సురేష్, ఓర్సు శ్రీను, కొడిదల విజయ్, కొడదల లింగయ్య ఉన్నారు.

నూతన వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మోత్కూర్
మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఎస్ఎన్ ఫంక్షన్ హాల్లో బుధవారం శ్రీ లక్ష్మీ హీరో మోటార్స్ ఆధ్వర్యంలో మెగా సర్వీస్ ఎక్స్చేంజ్ కార్నివాల్‌ను, నూతన వాహనాలను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోత్కూర్ పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హీరో షోరూం అధినేత మెట్టు మంగేష్, గణేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి, అవిశెట్టి అవిలి మల్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ పట్టణ నాయకులు గుండెగోని రామచంద్రు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మట్టినీరే.. మహౌషధం..!

- వందశాతం ప్యూరిఫైడ్..ఇమ్యూనిటీ గుణం..
- పేదోడి ఫ్రిజ్ కి బలే గిరాకి
- ఫ్రిజ్‌లున్నా సరే మట్టికుండవైపే మొగ్గు చూపుతున్నారు జనాలు.
- వేసవిలో మట్టి కుండల్లోని నీరు తాగితే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెప్పుకోస్తున్నారు నిపుణులు



నవతెలంగాణ-నల్లగొండటౌన్
జిల్లాలో రోజు రోజుకూ ఎండలు మండుతున్నాయి. దప్పిక తీర్చుకునేందుకు జనం మట్టి కుండల వైపు మొగ్గు చూపుతున్నారు. మట్టి కుండలు దాహం తీర్చడమే కాకుండా%ా% ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తాయట. అందుకే చాలామంది మట్టి కుండలోని నీళ్లను తాగడానికి ఇష్టపడుతున్నారు. ఇంట్లో ఫ్రిజ్ లు ఉన్నా సరే.. మట్టి కుండకే జై కొడుతున్నారు. మట్టికుండలోని నీళ్లు తాగితే ఏయే ప్రయోజనాలున్నాయో తెలుసుకోండి మరి.

వందశాతం ప్యూరిఫైడ్...
కుండలో పోసిన నీళ్లు వంద శాతం ప్యూరిఫైడ్ చేసిన నీటితో సమామని నిపుణులు స్వయంగా రిసెర్చ్ చేసి మరి చెప్పారు. ప్యూరిఫైడ్ నీటిని తాగడం వల్ల పలు అనారోగ్య సమస్యలు దూరవుతాయి. నీటిలోని మళినాలు కుండ పీల్చుకొని, ప్యూర్ వాటర్ గా మారుస్తుంది. మట్టి కుండలో అంతటి మహిమ ఉంది కాబట్టే మన పెద్దోళ్లు మట్టి కుండల్లో నీరు, మజ్జిగ ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.

ఇమ్యూనిటీ గుణం....
మంటి కుండలో నీళ్లు పోసి తాగడం వల్ల నీళ్లలో సహజ మినరల్స్, ఎలక్ట్రోలైట్స్ కోల్పోకుండా శరీరానికి అందించి ఎనర్జీని అందిస్తాయి. కుండలో నీరు నిల్వ చేసినప్పుడు, ఇమ్యూనిటీ గుణాలను అధికంగా పెంచుతుంది. జలుబు, దగ్గు, ఆస్మాతో బాధపడే వాళ్లు కుండ నీళ్లు తాగడం వల్ల, ఆ సమస్యల నుంచి బయటపడొచ్చు. మట్టి కుండలోని నీళ్లు తాగడం వల్ల ముఖ్యంగా వేసవిలో వడదెబ్బకు దూరంగా ఉండొచ్చు. కుండలోని నీటితో ముఖం కడిగితే ఎండ నుండి మంచి ఆహ్లాదాన్ని ఇస్తుంది. అంతేకాదు.. మెటబాలిజం రేటునూ పెంచుతుంది.

నో కెమికల్స్....
ఈ రోజుల్లో చాలామంది ప్లాస్టిక్ బాటిళ్లలో నీళ్లు తాగుతున్నారు. నిత్యం బాటిళ్లలో నీళ్లు తాగడం మంచిది కాదంటున్నారు డాక్టర్లు. అందుకే మట్టి కుండలోని నీళ్లను తాగాలని సూచిస్తున్నారు. కుండలోని వాటర్ ప్యూరిఫై అవ్వడం మాత్రమే కాకుండా, శరీరానికి ఎలాంటి హాని చేయదని చెపుతున్నారు.

పేదోడి ఫ్రిజ్ గా పేరు...
చాలామంది వేలకు వేలు పెట్టి ఫ్రిజ్ లు కొనలేరు. అందుకే పేదవాళ్లు మట్టి కుండలోని నీళ్లు తాగడానికి ఇష్టం చూపుతారు. పేదలు ఫ్రిజ్ కు బదులు మట్టి కుండలు కొంటున్నారు. వేసవి మొదలైందంటే నగరాలలో పాటు జిల్లా కేంద్రంలో దేవరకొండ రోడ్డు, బి టి ఎస్, బస్టాండ్, శివాజీ నగర్, క్లాక్ టవర్, సావర్కర్ నగర్ రహదారులప పక్కన కుండలు దర్శనమిస్తున్నాయి. రూ.200 నుంచి రూ.400 వరకు మార్కెట్లో కుండలు దొరుకుతున్నాయి.

మట్టిపాత్రల్లో వంట...
మట్టి పాత్రలు, మట్టి కుండలలో వంటకాలు చేయడానికి ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో మట్టి కుండలు, మట్టి పాత్రలకు ఎక్కువ డిమాండ్ ఏర్పడింది. టీ కప్పు నుంచి వాటర్ బాటిళ్ల, వంట పాత్రలు అందుబాటుల ఉంటున్నాయి. మట్టి వస్తువుల పై రంగు రంగుల చిత్రాలు చిత్రీకరించి పలు రకాల డిజైన్‌లలో ఆకర్షణీయంగా తయారు చేస్తూవిక్రయిస్తున్నారు.

ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు

నవతెలంగాణ-మిర్యాలగూడ
ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో మిర్యాలగూడ ఎమ్మెల్యే



క్యాంపు కార్యాలయం రెండు గేట్లకు రాజకీయ కార్యకలాపాలకు అవకాశం లేదని ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలున్నందున క్యాంపు కార్యాలయంలో ఎలాంటి పార్టీ సమావేశాలు, కార్యక్రమాలు ఉండవని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గమనించి సహకరించాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తరపున గేట్లపై ఫ్లెక్సీలను పెట్టారు. ఈ నెల 17న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ నేతలతో నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడిన విషయం పత్రికల్లో ప్రముఖంగా రావడంతో జిల్లా ఎన్నికల యంత్రాంగం స్పందించి మిర్యాలగూడ నియోజకవర్గం అధికారులకు సమావేశంపై వివరణ తీసుకోవాలని కోరినట్టు తెలిసింది. దీంతో ఎమ్మెల్యే స్పందించి ఫ్లెక్సీ పెట్టారు. వాస్తవంగా ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గతంలో లాగా పార్టీ కార్యకలాపాలు పార్టీ ఆఫీస్ లో నిర్వహించుకోవాలి. అయితే కాంగ్రెస్ నేతలు మాత్రం ఎలాంటి సమావేశాలు పెట్టమంటూనే సమావేశం నిర్వహించడంతో ఎన్నికల సంఘం దృష్టికి పోయింది.

వికలాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్గొండటౌన్

జిల్లాకేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో బుధవారం సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి చేతుల మీదుగా వికలాంగ ఉద్యోగ సంక్షేమ సంఘం డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ ని ఆవిష్కరించడం మంచి శుభ పరిణామమన్నారు. వికలాంగ ఉద్యోగుల సమస్యల పరిష్కారంతోపాటు సంక్షేమం కోసం పాటుపడతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుల రుద్రక్షి శ్రీనివాస్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరబోయిన లక్ష్మయ్య, రాష్ట్ర పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి,పంచాయతీరాజ్ మినిస్ట్రియల్ సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పు రాంబాబు, గౌరవాధ్యక్షులు కంచర్ల అంజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బోయపల్లి వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ జేరుకుల తిరుపతయ్య,కోశాధికారి కాసర్ల లింగారెడ్డి ,సూపరింటెంట్ శ్రీలత రెడ్డి సురేందర్ రెడ్డ,జిల్లా పరిషత్ యూనిటీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం పీఆర్ఓ శ్రీనివాస్‌ను అభినందించిన లింగంగౌడ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (పీఆర్వో) ప్రజా సంబంధాల అధికారిగా మిర్యాలగూడ మండలం ఊట్లపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వి.శ్రీనివాసరావు నియమితులయ్యారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి కార్యాలయంలో కలిసి శాలువా ,పూల మొక్క ఇచ్చి అభినందనలు తెలిపారు.. 20 ఏండ్లుగా జర్నలిస్ట్ వృత్తిలో ఉంటూ నిబద్ధతతో పనిచేస్తున్న శ్రీనివాస్ కు సీఎం పీఆర్వో దక్కడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జి. రవి, గుంటి మహేష్ పాల్గొన్నారు.

తిరుమలగిరిని మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే మందులసామేలు

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపాలిటీని సూర్యాపేట జిల్లాలోనే మోడల్‌మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తానని తుంగతుర్తి శాసనసభ్యులు మందులసామేలు తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో అవిశ్వాస తీర్మానం నెగ్గిన అనంతరం కౌన్సిలర్లతో కలిసి విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట జిల్లాలో నూతనంగా ఏర్పడ్డ మున్సిపాలిటీల అన్నింట్లోనూ తిరుమలగిరిని ప్రత్యేకంగా అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేయించి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక చొరవ చూపెడతానని చెప్పారు.గత ప్రభుత్వంలో తిరుమలగిరి మున్సిపాలిటీ తోపాటు మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. మున్సిపాలిటీలకు నిధులు లేక నీరసించిపోయిందని తెలిపారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వమని ప్రజలతోపాటు గ్రామ,మండల మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. మున్సిపల్‌చైర్‌పర్సన్, వైస్‌చైర్మెన్లపై ప్రవేశపెట్టిన అవిశ్వాసతీర్మానంతో తనకు సంబంధం లేదన్నారు.గత పాలకవర్గం ఒంటెద్దు పోకడ,అవినీతి పాలన మూలంగా విసిగి వేసారి పోయిన కౌన్సిలర్లే అవిశ్వాస తీర్మానం పెట్టారన్నారు. అవిశ్వాస తీర్మానానికి మద్దతు పలికి విజయం సాధించిన కౌన్సిలర్లతోపాటు కాంగ్రెస్ నాయకులందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లుఎల్సో జ్ నరేష్ మొగుళ్ళ జితేందర్ బత్తుల శ్రీనివాస్, చాగంటి అనసూయ రాములు కుదురుపాక శ్రీలత రాములు. ఫత్తేపురం సరిత నాగార్జున, కేసిడి సరళయాదవరెడ్డి, కన్నెబోయిన రేణుక లక్ష్మయ్య, చిరబోయిన హనుమంతు, గిలకత్తుల ప్రియలతరాముగౌడ్, పొన్నం రాజ్యలక్ష్మీ, భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

ఆస్పత్రి పారిశుధ్య కార్మికులకు వేతనాలివ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు అందించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సూపరిండేంట్ డా.వీరన్నకు బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్య కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఖాళీగా ఉన్న పారిశుద్య పోస్టులను కార్మికులను భర్తీచేయాలన్నారు. పారిశుద్య కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు, జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, బందెల భిక్షం, పారిశుద్య కార్మికులు భింపాక నాగేశ్వర్, నారపాక రాజ్ కుమార్, గాదె యాదమ్మ, శేఖర్, యాదమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

విజన్ నకిరేకల్ సంకల్పంతో ముందుకు

- అభివృద్ధిలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా
- ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- పీపుల్స్ క్వశ్చన్ అవర్ లో ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



విజన్ నకిరేకల్ సంకల్పంతో ముందుకు పోతున్నామని, అదే పేరుతో నకిరేకల్ పట్టణ అభివృద్ధి కోసం అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేస్తానని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారంపట్టణంలోని వినాయక బంకెట్ హాల్ లో ప్రజాపాలనకు 100 రోజులు ప్రజానాయకునికి 100 ప్రశ్నలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇరిగేషన్ రోడ్లు, విద్య వైద్యం నిరుద్యోగం అంశాల వారీగా అభివృద్ధి చేసే దిశగా ముందుకు పోతున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో నకిరేకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతానని పేర్కొన్నారు. తాము పాలకులం కాదని ప్రజా సేవకులమని ఉద్ఘాటించారు. నకిరేకల్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అఖిలపక్ష కమిటీని త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు .పట్టణంలోని మూసి రోడ్డులో నిర్మిస్తున్న నాన్ వెజ్ మార్కెట్ వల్ల ఈగలు, దోమలు వ్యాప్తి వ్యాప్తి చెంది విద్యార్థులు ఇబ్బంది పడే అవకాశం ఉన్నందున అక్కడ నాన్ వెజ్ మార్కెట్ ను ఏర్పాటు చేసేది లేదని తెలిపారు. పట్టణంలోని ప్రతి చెరువుకు హద్దులను ఏర్పాటు చేసి గ్రీన్ కారిడార్ ను ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. కడపర్తి, తాటికల్, మూసి రోడ్ల విస్తరణ కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. నకిరేకల్ పట్టణంలో కమర్షియల్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేసి ఆదాయ వనరులు పెంచే విధంగా చూస్తానని పై అంతస్తులో మల్టీప్లెక్స్ థియేటర్లను నిర్మించే విధంగా ప్రణాళిక ఉందన్నారు. ప్రజల సౌకర్యార్థం 33/11 కేవీ విద్యుత్తు లైను మార్పులు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన ప్రతి ఫిర్యాదు దరఖాస్తు రూపంలో ఉంటే చర్యలు తీసుకోవడంలో వెనుకాడనన్నారు.

అనంతరం ప్రజలు, పాత్రికేయులు, వివిధ పార్టీల నాయకులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. వాటిలో మచ్చుకు కొన్ని...

ప్రశ్న : కందగట్ల వెంకటేశ్వర్లు, నకిరేకల్

మీకు 68 వేల మైజారిటి రావడం కారణం ఏమిటి? నకిరేకల్ పట్టణంలో ఉర్దూవిద్యను ఏర్పాటు చేయాలి. పాలిటెక్నిక్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి. మీరు శాశ్వత నిరుద్యోగ యువతకు కోచింగ్ సెంటర్ ను ఎప్పుడు ఏర్పాటు చేస్తారు?

నల్లగొండ జిల్లాలో నకిరేకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి బలం, కరోన విపత్తు సమయాల్లో నేను చేసిన సహాయం, ఈ రాష్టంలో ప్రజా పాలన రావాలని ప్రజలు భావించారు కాబట్టే ఈ నియెజకవర్గ ప్రజలు భారీ మైజారిటితో గెలిపించారు. రామన్నపేట, చిట్యాల ప్రాంత ప్రజలకు పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాలువను ప్రారంభిస్తాం. నార్కెట్‌పల్లి, కట్టంగూర్ మండల ప్రజలకు బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టును కూడా త్వరలో పూర్తి చేసి మా మార్క్ పాలన చూపిస్తాం. నకిరేకల్ మండల ప్రజలకు అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్‌ను ప్రారంభిస్తాం. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంగ్లీషు మీడియంను మళ్ళీ అందిస్తాం. నకిరేకల్ పట్టణంలో ఐటీ కళాశాలను తీసుకువస్తాం. ఏప్రిల్ 1నుండి పూర్తి స్థాయిలో కొచింగ్ సెంటర్ ను ప్రారంభిస్తాం.

ప్రశ్న : గట్టు శ్యాంసుందర్ ,నకిరేకల్.

వచ్చే ఐదేళ్లలో పట్టణాన్ని ఎలా అభివృద్ధి చేస్తారు.

పట్టణంలోని మెయిన్ సెంటర్లో రింగు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నందునే దానిని తొలగించాం. ప్రస్తుతం అక్కడ ఏర్పాటు చేయదలచుకున్న దానిని డెమో రూపంలో పరిశీలించిన తర్వాతనే నిర్మాణం చేస్తాం. ఇందిరమ్మ విగ్రహాన్ని మధ్యలో ఏర్పాటు చేస్తాం.

ప్రశ్న :- శ్రావణ్ కుమార్ ,నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో యువత చెడు మార్గంలో పయనిస్తుంది దీనిపై మీ స్పందన

మన దగ్గర తీవ్రమైన గంజాయి సమస్య ఉంది. అప్పుడు మనం 80 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పూర్తి నిఘా ఏర్పాటు చేయటంతో కొంచం కంట్రోల్ చేయగలిగినం . నకిరేకల్ నియోజకవర్గాన్ని మత్తుపదార్థల రహిత ప్రాంతంగా నిర్మూలన చేసి యువతను కాపాడుకుంటాం. స్పెషల్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసి గంజాయి దిగుమతి కాకుండా చూస్తాను.

ప్రశ్న:- సాధీక్ అలీ , నార్కెట్‌పల్లి

నార్కట్‌పల్లి లో బస్సు డిపోను పున ప్రారంభం ఎప్పుడు చేస్తారు? అద్దె భవనాలు కొనసాగుతున్న గురుకుల పాఠశాలకు సొంత భవనాలు ఎప్పుడు ఏర్పాటు చేస్తారు. యువతకు ఇండోర్ స్టేడియం ఎప్పుడు నిర్మాణం చేస్తారు.

నార్కట్‌పల్లి ఆర్టీసీ బస్సు డిపోను పార్లమెంటు ఎన్నికల తర్వాత జిల్లా మంత్రి ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కచ్చితంగా పునప్రారంభం చేస్తాం.. ముఖ్యమంత్రి గారి దృష్టి కి తీసుకెళ్ళి గురుకుల పాఠశాల సోంత భవనాలతో నిర్మాణ చేస్తాం. ప్రతి సంవత్సరం క్రీడాపోటిలను నిర్వహిస్తాం .

ప్రశ్న :- దొమ్మాటి సైదులు, నకిరేకల్.

నకిరేకల్ బస్టాండ్ అభివృద్ధి. అర్ అండ్ బి ఆఫీసును ఎప్పుడు ఏర్పాటు చేస్తారు. కుమ్మరి కులస్థులకు మట్టి ఉచితంగా దొరికేలా చర్యలు తీసుకోవాలి.

బస్టాండ్ ను కచ్చితంగా పునప్రారంభం చేస్తాం. ఆర్ అండ్ బి ఆఫీసును ఏర్పాటు చేస్తాం. కుమ్మరి కులస్థులకు మట్టి దొరికేలా అక్కడ ఉన్న చెరువులో హక్కు కల్పిసాం.

ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య, టీపీసీసీ మెనీఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, ఎంపీపీలు బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, జేల్లా ముత్తులింగం, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, గాజుల సుకన్య, మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, గుత్తా మాధవరెడ్డి, యాస కరుణాకర్ రెడ్డి, లింగాల వెంకన్న, కొమ్మనబోయిన సైదులు, నకిరేకంటి ఏసు పాదం, గాదగోని కొండయ్య యానాల లింగారెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కథలు విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయి

నవతెలంగాణ-చండూరు



కథలు వినడం, చెప్పడం ద్వారా విద్యార్థులలో స్ఫూర్తి కలగడమే కాకుండా ఆలోచనాశక్తి పెరుగుతుందని ప్రముఖ బాలసాహితీవేత్త కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి తెలిపారు. బుధవారం వరల్డ్ స్టోరీ టెల్లింగ్ డే సందర్భంగా పట్టణకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఏడవ తరగతి విద్యార్థులకు కథ చెప్పే విధానాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ కథలు చెప్పడం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుందని అభ్యసనం సులువుగా నేర్చుకునేందుకు కథలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.

ఆస్తి పన్ను సకాలంలో చెల్లించాలి : కమిషనర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆస్తిపన్ను సకాలంలో చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్ అన్నారు. బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, ఈదులగూడ పెట్రోల్ బంకు, రాంచంద్రగుడలోని మినా ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్లి బకాయిలు చెల్లించాలని ఆయన వెళ్లి కోరారు. యాజమాన్యం ఒకటి, రెండు రోజుల్లో చెల్లిస్తామని గడువు కోరారు. చెల్లించకుంటే జప్తు చేస్తామని హెచ్చరించారు.

తిరుమలనాథ స్వామి రథోత్సవంలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో బుధవారం నిర్వహించిన తిరుమలనాథ స్వామి రథోత్సవం కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని పూజలు నిర్వహించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, చిట్యాల మున్సిపల్ కౌన్సిలర్ కోనేటి కృష్ణ, బట్టు ఐలేష్ తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-మోత్కూర్

మండల పరిధిలోని దత్తప్పగూడెం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ముక్కెర్ల కృష్ణకు బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పదివేల రూపాయలను ఆర్థిక సహాయంగా పంపించగా.. మాజీ ఎంపీటీసీ ఎలుగు పార్వతమ్మ యాదయ్య కృష్ణ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ ఉపాధ్యక్షులు చింత చంద్రయ్య, సీనియర్ నాయకులు వల్లందాస్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి పేద ప్రజలకు అందే అదేవిధంగా చూడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేశ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం సీపీఐ కార్యాలయంలో అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, అర్హులైన పేదలకు ఇల్లు కట్టియ్యాలని పార్టీ ముఖ్య సభ్యుల సమావేశం నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధి పనిని ఆధార్ కార్డు అనుసంధానం చేయాలని, పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించి, పనిముట్లు సమకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌడబోయిన పరశురామ్, గుట్టిపాముల శ్రీనివాసరాజు, యాదపాక కిష్టయ్య, నమిలే సామి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రయోజనమే బీఆర్ఎస్ అభిమతం

- బచ్చు రామకృష్ణ


నవతెలంగాణ-మర్రిగూడ



తెలంగాణ ప్రయోజనమే బిఆ ర్ఎస్ పార్టీ అభిమ తమని రైతు బంధు సమితి మండల మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక పదవులను గడ్డి పోసల్లాగా విసిరేసి తెలంగాణ ప్రయోజనమే జీవిత లక్ష్యంగా తలచి బీఆర్ఎస్ పార్టీని స్థాపించిన మహా నాయకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు.పార్టీ స్థాపించిన నాటి నుండి గెలుపోటములు, వెన్నుపోటు రాజకీయాలు కేసీఆర్‌కు కొత్తవి కాదన్నారు. నాయకులు పార్టీలు మారడం వల్ల బీఆర్ఎస్‌కు వచ్చిన ముప్పేం లేదని,తెలంగాణ ప్రజలు ఎప్పుడు కేసీఆర్ వెన్నంటే ఉంటారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని,మరోవైపు సరైన కరెంటు ఇవ్వక పంటలు ఎండి ప్రస్తుతం రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉన్నదని అన్నారు.అబద్ధపు హామీలతో అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరును ప్రజలు గుర్తిస్తున్నారని, ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ గ్రామ శాఖ రాపోలు యాదగిరి,గోపి నాయక్, చెరుకు శ్రీరామ్,తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలి

నవతెలంగాణ-సంస్థనారాయణపురం



మహిళలు ఉపాధి అవకాశాలను మెరుగు పరచుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని శ్వేతిక జీవనోపాధి సేవ ఫౌండేషన్ నిర్వాహకులు పడిగల శివకుమార్ అన్నారు. బుధవారం మండ లంలోని కొతులాపురం గ్రామంలో ఆ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అగరబత్తీల తయారీ ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మహిళా నాయకురాలు బాణావత్తు సుజాత బాయి, శివకుమార్ మాట్లాడారు. మహిళలు కుటీర పరిశ్రమలను స్థాపించుకుని స్వయం ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోఆర్డినేటర్ కొత్త కొమురయ్య, కోఆర్డినేటర్ కొత్త అంశమ్మ, సీనియర్ వాలంటర్ సువర్ణ, విజయ్, అంజలి, లింగమణి, మహేశ్వరి, సంతోష, లావణ్య పాల్గొన్నారు.



ఘనంగా చక్రతీర్థ స్నానం

వైభవంగా దేవతోద్వసన, దోపు ఉత్సవం

నేడు బ్రహ్మోత్సవాల ముగింపు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ బ్రహ్మోత్సవాలు భాగంగా బుధవారం మహా పూర్ణ హుతి చక్ర తీర్థం కార్యక్రమాలను ఆలయ అర్చకులు అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. సమస్థలోకాలు సుఖశాంతి మయం కావాలని లోకంలో సూర్యుష్టి కలిగి సస్యశ్యామలంగా ఉండాలని, భక్తి భరితంగా మహా పూర్ణహుతి అర్చకులు నిర్వహించారు. చక్రతీర్థంలో భాగంగా లక్ష్మీ నరసింహ స్వామివారిని స్వామివారి విష్ణు పుష్కరిలో పవిత్ర స్నానం చేపట్టారు. సాయంత్రం పుష్పయాగము దేవత ఉద్వాసన దోపు ఉత్సవం ఆలయ అర్చకులు వైభవంగా చేపట్టారు. ఉత్సవాలల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు కోండ పైన నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం పాండురంగ భజన మండలి ,గాయత్రి భజన మండలి, వీర ప్రతాప భజన మండలి వారితో భజన నిర్వహించారు. అనంతరం భాస్కరభట్ల ఆంజనేయ శర్మతో వామన అవతార వైభవం గురించి ఉపన్యాస కార్యక్రమం జరిగింది. అనంతరం లక్ష్మీనారాయణ భాగవతార్‌తో తిరు మంగల్వార్ చరిత్రను హరికథ గానంతో చేపట్టారు. సాయంత్రం ఎస్ నాగజ్యోతి గాయత్రిలతో భక్తి సంగీతం అనంతరం పద్మతో కర్ణాటక సంగీత కార్యక్రమం కుమారి మహినితో కూచిపూడి ప్రదర్శన చేపట్టారు. నేడు బ్రహ్మోత్సవాల ముగింపు ఉంటుంది. 11 రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించిన బ్రహ్మోత్సవాలు గురువారం అష్టోత్తర శతఘటాబిషేకంతో ముగుస్తాయి.

ఎంపీ అభ్యర్థిగా జహంగీర్‌ను ప్రకటించడం హర్షణీయం

నవతెలంగాణ-రామన్నపేట

భువనగిరి లోక్ సభ ఎన్నికలలో భువనగిరి ఎంపీ అభ్యర్థిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్‌ను ప్రకటించడం అర్హనీయమని ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు గాదె నరేందర్, బావండ్లపల్లి బాలరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాటం జరిగిన బోనగిరి జిల్లాలో ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై పోరాటం చేసే పేద అభ్యర్థి జహంగీర్ ను ఓటర్లు తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో వారు కోరారు. పార్లమెంటులో కమ్యూనిస్టులు ఉంటే తమ నియోజకవర్గం అభివృద్ధి పదంలో దూసుకుపోతుందన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆలోచించి, భ్రమలకు లోను కాకుండా నిరంతరం కార్మికుల, రైతుల కోసం పోరాటం చేసే సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

బీజేపీ మండలాధ్యక్షునిగా రాజేందర్ నాయక్

నవతెలంగాణ-మర్రిగూడ

బిజెపి నూతన మండల అధ్యక్షులుగా పత్లావత్ రాజేందర్ నాయక్ ఎన్నికయ్యారు. బుధవారం బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు పాల్గొన్నారు.